మన

# క్రాంతి

KR TV

ఇది వాస్తవ పత్రిక...




Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :137 | శుక్రవారం 18 ఏప్రిల్ 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-

## భూ భారతి దేశానికే రోల్ మోడల్

- పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ప్రతి రైతుకు న్యాయం జరగాలనే లక్ష్యంతోనే భూభారతి ధరణి'ని అడ్డుపెట్టుకుని బీఆర్ఎస్ లక్షలాది ఎకరాలను దొచేసింది భూ సమస్యలను పరిష్కరించేందుకు ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపాం



2 లో

## తెలంగాణ రైజింగ్ కాదు ఫాలింగ్.. -హరీష్ రావు

రేవంత్ పాలనలో తెలంగాణ రైసింగ్ కాదు.. ఫాలింగ్ అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ఆదాయ క్షీణతపై స్పందించిన ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేశారు. ఈ సందర్భంగా హరీష్ రావు.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆర్థిక వృద్ధి గణనీయంగా పడిపోతుండటం ఆందోళనకరమని అన్నారు.



2 లో

## మోడీ, అమిత్ షాలు పెద్ద కేడీలు

రాహుల్ గాంధీని రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేక ప్రధాని నరేంద్ర మోడీ దర్యాప్తు సంస్థల ద్వారా తప్పుడు కేసులు పెడుతున్నారని ఆరోపించారు. బ్రిటిష్ పాలకులకు కూడా భయపడని కాంగ్రెస్ నాయకులు మోడీకి భయపడతారని అనుకోవడం మూర్ఖత్వమని వ్యాఖ్యానించారు.



2 లో





# తెలంగాణకు భారీ పెట్టుబడి ఒప్పందం

- మారుబెనీతో సీఎం రేవంత్ రూ.వెయ్యి కోట్ల ఒప్పందం
- ఫ్యూచర్ సిటీలో కొత్త ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు
- ప్రాజెక్ట్ మొదటి దశలో 600ఎకరాల్లో పార్క్ అభివృద్ధి
- టోక్యోలో లెటర్ ఆఫ్ ఇంటెంట్‌పై సంతకాలు
- ఫ్యూచర్ సిటీలో అభివృద్ధి కానున్న తొలి పార్క్
- తెలంగాణలో 30,000 ఉద్యోగ అవకాశాలు

**తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం జపాన్ పర్యటనలో కీలక పెట్టుబడి ఒప్పందాన్ని కుదుర్చుకుంది. జపాన్‌కు చెందిన ప్రముఖ వ్యాపార సంస్థ మారుబెనీ కార్పొరేషన్, హైదరాబాద్‌లో అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీలో 600 ఎకరాల్లో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు చేయడానికి రూ. 1,000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో ముందుకొచ్చింది.**

ఈ పార్క్‌లో ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్, డిఫెన్స్ వంటి రంగాల్లో పరిశ్రమలు స్థాపించనున్నాయి. దీని ద్వారా రాష్ట్రంలో సుమారు 30,000 ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయి. మారుబెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టోక్యోలో కలసి, ఈ ప్రాజెక్టుకు సంబంధించిన లెటర్ ఆఫ్ ఇంటెంట్‌పై సంతకాలు చేశారు

2 లో

# ప్రభుత్వాన్ని కూలగొట్టే ఆలోచన లేదు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, హెచ్‌సీయూ భూములపై జరిగిన రూ.10 వేల కోట్ల అవకతవకలపై సుప్రీంకోర్టు సాధికార కమిటీ నివేదికను ప్రస్తావించారు. ఈ అవకతవకలపై కేంద్ర దర్యాప్తు సంస్థలు విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు.

కేటీఆర్ మాట్లాడుతూ, "రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయింది. ప్రజలే ఈ ప్రభుత్వాన్ని కూలగొట్టే స్థితిలో ఉన్నారు. మేము ఈ ప్రభుత్వాన్ని కూలగొట్టే ఆలోచనలో లేము, కానీ ప్రజలే తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తారు" అని అన్నారు.



2 లో

అలాగే, తెలంగాణ పోలీసులపై కూడా ఆయన విమర్శలు చేశారు. కొంతమంది పోలీసులు రేవంత్ రెడ్డి ప్రైవేట్ సైన్యంలా వ్యవహరిస్తున్నారని, ఇలాంటి చర్యలను సహించబోమని హెచ్చరించారు. అవినీతి, పర్యావరణ విధ్వంసం వంటి అంశాలపై ప్రధాని మోదీ స్పందించకపోతే, కేంద్ర ప్రభుత్వంపై ప్రజల్లో అనుమానాలు పెరుగుతాయని ఆయన అన్నారు.

## ప్రధాని మోడీ పర్యటన ఖరారు..

రాజధాని అమరావతి నిర్మాణాల పునఃప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన ఖరారైంది. మే 2న సాయంత్రం 4 గంటలకు రాజధాని పనులను ప్రధాని ప్రారంభించనున్నారు. పునఃప్రారంభోత్సవ కార్యక్రమం కోసం సచివాలయం వెనక బహిరంగ సభ వేదికను ఏపీ సర్కారు ఎంపిక చేసింది. ఇందుకోసం ఇప్పటికే ప్రభుత్వం ఏర్పాట్లు ప్రారంభించింది. ప్రధాని పర్యటన ఏర్పాట్ల కోసం మంత్రుల కమిటీని ప్రభుత్వం నియమించింది. మరోవైపు భద్రతా ఏర్పాట్లను ఎస్పీజీ బృందం పర్యవేక్షిస్తోంది.



2 లో

## ఆనాడు బ్రిటిష్ వాళ్లకే భయపడలే.. మీరేంత..? - డిప్యూటీ సీఎం భట్టి



2 లో

- కాంగ్రెస్ ను చూసి బీజేపీ భయపడుతోంది
- ఇందిరా, రాజీవ్ దేశం కోసం త్యాగం చేశారు
- బీజేపీ కీలుబొమ్మ ఈడీతో కాంగ్రెస్‌ను భయపెట్టలేదు

కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఈడీ తప్పుడు కేసులు పెట్టిందని.. కాంగ్రెస్ ను చూసి బీజేపీ భయపడుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ పేర్లను చేర్చడాన్ని నిరసిస్తూ టీపీసీసీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ మేరకు హైదరాబాద్ ఈడీ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. సోనియా, రాహుల్ పై పెట్టిన కేసులకు భయపడి ధర్నా చేయడం లేదని.. ప్రజాస్వామ్యం కోసం పోరాటం చేస్తున్నామని చెప్పారు.

## వక్ఫ్ బోర్డును అడ్డం పెట్టుకొని దేశమంతా దోచుకుంటున్నారు..



2 లో

- తెలంగాణలో వక్ఫ్ ఆదాయం ఎక్కడికి పోతుంది అక్బరుద్దీన్, రేవంత్ రెడ్డి చెప్పాలి
- వక్ఫ్ ఆదాయం అసదుద్దీన్ , అక్బరుద్దీన్ చెంచాలకు ఉపయోగపడుతుంది,

## గ్లోబల్ యంగ్ లీడర్‌గా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



2 లో

వరల్డ్ ఎకనామిక్ ఫోరం గ్లోబల్ యంగ్ లీడర్ జాబితాలో తెదేపా ఎంపీ, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకి స్థానం లభించింది. ప్రపంచవ్యాప్తంగా తమ రంగాల్లో ఉత్తమ నాయకత్వం కనబరిచిన యువ నాయకులను వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎంపిక చేస్తుంది. ఈసారి భారత్ నుంచి ఏడుగురు ఎంపికయ్యారు. దీనిపై రామ్మోహన్ నాయుడు స్పందిస్తూ వరల్డ్ ఎకనామిక్ ఫోరం ద్వారా ' యంగ్ గ్లోబల్ లీడర్'గా ఎంపిక కావడాన్ని గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమైన, ప్రభావితమైన నిర్ణయాలు తీసుకునే స్థానంలో భారత యువత ప్రాధాన్యం పెరుగుతోందన్నారు. నిజాయితీ, నూతన ఆలోచనలతో ప్రజలకు సేవ చేయాలని ఈ గుర్తింపు మరింత గుర్తు చేస్తుందని ఆయన అన్నారు.

## నేటిమాట

"మార్పు కోసం ఎదురు చూసే బదులు, మీరు మార్పు అవ్వండి."



-బరాక్ ఒబామా

## టీటీడీని అపవిత్రం చేసేందుకు వైసీపీ నేతల యత్నం..!



2 లో

- వైసీపీ, టీటీడీ మాజీ చైర్మన్ కరుణాకర్ రెడ్డిపై మంత్రి ఆనం ఫైర్..
- టీటీడీని అపవిత్రం చేసేందుకు వైసీపీ నేతల ప్రయత్నాలు..
- టీటీడీపై అదేపనిగా విమర్శలు చేస్తున్నారు..

## ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ జారీ చేసిన ఏపీ ప్రభుత్వం

చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం గురువారం ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్‌ను జారీ చేసింది. బుధవారం ఈ బిల్లు గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆమోదం పొందింది. దీంతో ఈ రోజు న్యాయ శాఖ ఆర్డినెన్స్ నెం 2 ఆఫ్ 2025 జారీ చేసింది. ఈ మేరకు న్యాయ శాఖ సెక్రటరీ గొట్టపు ప్రతిభాదేవి ఉత్తర్వులు జారీ చేశారు.మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్న నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గురువారం సచివాలయంలో ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె.విజయనంద్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.

2 లో

## కుంభమేళాలో కుల వివక్ష చూపించారు

- రాహుల్ గాంధీపై ఈడీ చర్యలు అన్యాయం
- మోడీ సర్కార్ కక్షపూరితంగా పని చేస్తోంది



2 లో

# భూ భారతి దేశానికే రోల్ మోడల్ - పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

తెలంగాణలో భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతుల హక్కులను కాపాడేందుకు 'భూభారతి' చట్టాన్ని తీసుకువచ్చామని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నారాయణపేట జిల్లా మద్దూరు మండలంలోని ఖాజీపూర్ గ్రామంలో భూభారతి పోర్టల్ పైలట్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

"రాష్ట్రంలో భూ సమస్యలను పరిష్కరించేందుకు ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపాం. ప్రతి రైతుకు న్యాయం జరగాలనే లక్ష్యంతో భూభారతి చట్టాన్ని రూపొందించాం. ఇది దేశానికి రోల్ మోడల్‌గా నిలుస్తుంది" అని మంత్రి పేర్కొన్నారు.

పూర్వ ప్రభుత్వం అమలు చేసిన 'ధరణి' పోర్టల్‌లో అనేక లోపాలు ఉన్నాయని, దాన్ని అడ్డుపెట్టుకుని లక్షలాది ఎకరాలు దోచుకున్నారని ఆయన ఆరోపించారు. "ధరణిలో ఉన్న లోపాలను సరిదిద్దాలని బీఆర్ఎస్ నేతలే స్వయంగా నా వద్దకు వచ్చారు. అసెంబ్లీలో కూడా కొందరు మాజీ మంత్రులు ఈ విషయాన్ని ప్రస్తావించారు" అని మంత్రి తెలిపారు.

రైతులు ఎలాంటి ఖర్చు లేకుండా తమ భూ సమస్యలను పరిష్కరించుకునేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. "రెవెన్యూ అధికారులు ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను పరిష్కరిస్తారు. మేం నాలుగు మండలాలను పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేశాం. మే 1 నుంచి ప్రతి జిల్లాలో ఒక మండలాన్ని పైలట్‌గా ఎంపిక చేసి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తాం. జూన్ 2న ఈ పైలట్ మండలాల్లో భూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం" అని మంత్రి వివరించారు. "రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో రెవెన్యూ అధికారులు సందర్శించి భూ సమస్యలను పరిష్కరిస్తారు. రైతులు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా భూభారతి చట్టం భద్రత కల్పిస్తుంది" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు..

## తెలంగాణ రైజింగ్ కాదు, ఫాలింగ్.. -హరీష్ రావు

రేవంత్ పాలనలో తెలంగాణ రైసింగ్ కాదు.. ఫాలింగ్ అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ఆదాయ క్షీణతపై స్పందించిన ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేశారు. ఈ సందర్భంగా హరీష్ రావు.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆర్థిక వృద్ధి గణనీయంగా పడిపోతుండటం ఆందోళనకరమని అన్నారు. ఇటీవల విడుదలైన కాగ్ రిపోర్ట్ ప్రకారం రాష్ట్ర సొంత పన్నుల ఆదాయం 2023-24లో రూ. 1,24,146.19 కోట్లు కాగా, 2024-25 నాటికి రూ.1,24,054.38 కోట్లకు తగ్గిందని తెలిపారు.

దీంతో ప్రభుత్వ ఆదాయంలో రూ. 91.81 కోట్ల తగ్గుదల నమోదైందని అన్నారు. కరోనా మహమ్మారి సమయం లో తప్ప రాష్ట్రంలో ఇంతటి తగ్గుదల ఎప్పుడూ కనిపించలేదని చెప్పారు. అంతేగాక 2014-15 నుండి 2022-23 వరకు బీఆర్ఎస్ పాలన లో తెలంగాణ 12 శాతం సీఏజీఆర్ తో సొంత పన్నుల ఆదాయ వృద్ధిని సాధించిందని పేర్కొన్నారు. ఇక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనాలోచిత నిర్ణయాలు, అవగాహన లేని పాలన రాష్ట్ర వృద్ధి తగ్గుదలకు కారణమయ్యాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు.

# ప్రభుత్వాన్ని కూలగొట్టే ఆలోచన లేదు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, హెచ్‌సీయూ భూములపై జరిగిన రూ.10 వేల కోట్ల అవకతవకలపై సుప్రీంకోర్టు సాధికార కమిటీ నివేదికను ప్రస్తావించారు. ఈ అవకతవకలపై కేంద్ర దర్యాప్తు సంస్థలు విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు.

కేటీఆర్ మాట్లాడుతూ, "రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయింది. ప్రజలే ఈ ప్రభుత్వాన్ని కూలగొట్టే స్థితిలో ఉన్నారు. మేము ఈ ప్రభుత్వాన్ని కూలగొట్టే ఆలోచనలో లేము, కానీ ప్రజలే తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తారు" అని అన్నారు.

అలాగే, తెలంగాణ పోలీసులపై కూడా ఆయన విమర్శలు చేశారు. కొంతమంది పోలీసులు రేవంత్ రెడ్డి ప్రైవేట్ సైన్యంలా వ్యవహరిస్తున్నారని, ఇలాంటి చర్యలను సహించబోమని హెచ్చరించారు. అవినీతి, పర్యావరణ విధ్వంసం వంటి అంశాలపై ప్రధాని మోదీ స్పందించకపోతే, కేంద్ర ప్రభుత్వంపై ప్రజల్లో అనుమానాలు పెరుగుతాయని ఆయన అన్నారు.

కేటీఆర్ మాట్లాడుతూ, "మేము అధికారులను బలి పశువులుగా చేయలేదు. ఫార్ములా ఈ రేసు విషయంలో నేను విధానపరమైన నిర్ణయాలు తీసుకున్నాను. ప్రభుత్వ ఉత్తర్వులను టీఎస్ఐఐసీ తుంగలో తొక్కింది. చెరువులను కూడా తనఖా పెట్టారు. ఇవి ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనాలు" అని అన్నారు.?

కేటీఆర్ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీశాయి. ప్రజలే ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# గ్లోబల్ యంగ్ లీడర్‌గా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

మొదటి పేజీ తరువాయి

2014లో 26 ఏళ్ల అతి చిన్న వయసులో పార్లమెంట్ సభ్యుల్లో ఒకరిగా ఉన్న రామ్మోహన్ నాయుడు.. 2024 నుంచి ప్రధాని నరేంద్ర మోదీ మంత్రివర్గంలో క్యాబినెట్ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆయన నాయకత్వంలో పౌర విమానయాన శాఖ కొత్త పుంతలు తొక్కుతోంది. విమానాశ్రయాల్లో మౌలిక సదుపాయాల కల్పన నుంచి.. దేశంలోని వివిధ మారుమూల ప్రాంతాలకు వైమానిక సేవలను అభివృద్ధి చేసేందుకు ఆయన ఎంతో కృషి చేస్తున్నారు.

తెలుగువారికి గర్వకారణం: చంద్రబాబు

యంగ్ గ్లోబల్ లీడర్‌గా ఎంపికైన రామ్మోహన్ నాయుడుకి సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఈ ప్రతిష్ఠాత్మక గుర్తింపు దేశానికి, ముఖ్యంగా తెలుగువారికి గర్వకారణమన్నారు. ప్రజాసేవలో రామ్మోహన్ అంకితభావం.. యువతకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందన్నారు. రామ్మోహన్ యంగ్ గ్లోబల్ లీడర్‌గా ఎంపిక కావడం ఏపీకి, భారత్‌కు గర్వకారణమని మంత్రి లోకేశ్ అన్నారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నుంచి ప్రేరణ పొందడం సంతోషంగా ఉందన్నారు. మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

# వక్ఫ్ బోర్డును అడ్డం పెట్టుకొని దేశమంతా దోచుకుంటున్నారు..

బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో వక్ఫ్ చట్టంపై వర్క్ షాప్ నిర్వహించారు. వర్క్ షాప్ కి బీజేపీ జాతీయ సహా ప్రధాన కార్యదర్శి శివ ప్రకాశ్, జాతీయ కార్యదర్శి అరవింద్ మీనన్, కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. "తెలంగాణలో వక్ఫ్ ఆదాయం ఎక్కడికి పోతుంది అక్బరుద్దీన్ రేవంత్ రెడ్డి చెప్పాలి.. వక్ఫ్ ఆదాయం అసదుద్దీన్ అక్బరుద్దీన్ చెంచాలకు ఉపయోగపడుతుంది, తప్ప సామాన్యులకు ఉపయోగ పడడం లేదు.. వక్ఫ్ ఆదాయం బినామీల ద్వారా దారుస్సలంకి వెళ్తుంది..

దేశమంతా వక్ఫ్ బోర్డును అడ్డం పెట్టుకొని దోచుకుంటున్నారు.. వక్ఫ్ బోర్డు ఆదాయంపై ఇప్పటి వరకు ఆడిట్ జరగలేదు.. వక్ఫ్ బోర్డు దగ్గర ఎంత భూమి ఉందో చెప్పరు.. డాక్యు మెంట్ లు వాళ్ళ నాయకుల ఇళ్ళల్లో ఉంటాయి.. కొత్త చట్టం వల్ల రెగ్యులర్ గా ఆడిట్ జరుగుతుంది.. భూముల వివరాలు మొత్తం డిజిటలైజ్ చేస్తాం.. మీకు దమ్ము ధైర్యం ఉంటే అసదుద్దీన్ ఓవైసీ ఎంత మంది పేదలకు న్యాయం చేశారో రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నాయకులు చెప్పాలి" అని సవాల్ విసిరారు.

# మోడీ, అమిత్ షాలు పెద్ద కేడీలు -ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్

ఈడీ ఛార్జ్‌షీట్‌లో సోనియా గాంధీ, రాహుల్ గాంధీల పేర్లు చేర్చడాన్ని నిరసిస్తూ, టీపీసీసీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ నాయకులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, కాంగ్రెస్ పార్టీ కీలక నేతలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ, రాహుల్ గాంధీని రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేక ప్రధాని నరేంద్ర మోడీ దర్యాప్తు సంస్థల ద్వారా తప్పుడు కేసులు పెడుతున్నారని ఆరోపించారు. బ్రిటీష్ పాలకులకు కూడా భయపడని కాంగ్రెస్ నాయకులు మోడీకి భయపడతారని అనుకోవడం మూర్ఖత్వమని వ్యాఖ్యానించారు. అధినాయకులపై కుట్రలు చేస్తున్న మోడీ, అమిత్ షాలను పెద్ద కేడీలు అని విమర్శించారు.

దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబాన్ని అన్యాయంగా లక్ష్యంగా చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య సంగ్రామంలో బీజేపీ నాయకుల పాత్ర ఎక్కడుందో చెప్పాలని ప్రశ్నించారు. సొంత ఇల్లు, భూమి కూడా లేని సోనియా, రాహుల్‌లపై కుట్రలు చేస్తే, దేశవ్యాప్తంగా కాంగ్రెస్ వాదులు ఏకమవుతారని హెచ్చరించారు. 2029లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని అన్నారు

దేశంలో బీజేపీ నాయకులు విద్వేషాన్ని రెచ్చగొడుతుంటే, రాహుల్ గాంధీ ప్రేమను పంచుతున్నారని, అది కాంగ్రెస్ పార్టీ విధానమని చెప్పారు. దేశంలో జరుగుతున్న అక్రమాలను ప్రశ్నించే ప్రజాస్వామ్యవాదులపై ఈడీ, ఐటీ దాడులు చేయిస్తున్న మోడీని ప్రజలు తగిన శిక్ష విధిస్తారని అద్దంకి దయాకర్ అన్నారు.

## ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ జారీ చేసిన ఏపీ ప్రభుత్వం

చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం గురువారం ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్‌ను జారీ చేసింది. బుధవారం ఈ బిల్లు గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆమోదం పొందింది. దీంతో ఈ రోజు న్యాయ శాఖ ఆర్డినెన్స్ నెం 2 ఆఫ్ 2025 జారీ చేసింది. ఈ మేరకు న్యాయ శాఖ సెక్రటరీ గొట్టపు ప్రతిభాదేవి ఉత్తర్వులు జారీ చేశారు.

మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్న నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గురువారం సచివాలయంలో ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె.విజయనంద్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఎటువంటి ఆటంకాలు లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తున్నందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయనంద్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

అలాగే సీఏంవో కార్యాలయంలో..సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ రవిచంద్ర, సిఎం సెక్రటరీ పీఎస్ ప్రద్యుమ్నతోపాటు ముఖ్యమంత్రి అడిషనల్ సెక్రటరీ ఏవీ రాజమౌళితో మంద కృష్ణ మాదిగ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి కావడానికి సహకరించినందుకు వారికి మంద కృష్ణ మాదిగ కృతజ్ఞతలు తెలిపారు.

తాజాగా అంటే.. ఏప్రిల్ 16వ తేదీన వెలగపూడిలోని సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాలన్నింటికీ విద్య, ఉద్యోగాల్లో సమాన, న్యాయమైన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా.. ఎస్సీ వర్గీకరణ అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ప్రక్రియలో అతి ముఖ్యమైన ముసాయిదా ఆర్డినెన్స్‌కు మంత్రిమండలి ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే.

# టీటీడీని అపవిత్రం చేసేందుకు వైసీపీ నేతల యత్నం..! మంత్రి ఆనం ఫైర్


టీటీడీ ఎస్వీ గోశాల వ్యవహారంపై పొలిటికల్ హీట్ పెరిగింది.. పాలక, ప్రతిపక్షాలు సవాళు ,, ప్రతిసవాళ్లతో తిరుపతిలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.. అయితే, ఈ వ్యవహారంపై స్పందించిన మంత్రి ఆనం రామానారాయణరెడ్డి.. వైసీపీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.. టీటీడీని అపవిత్రం చేసేందుకు వైసీపీ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. అధికారులను నిర్వీర్యం చేసి.. పాలక మండలిని అవమానకరంగా దూషించాలని తిరుపతి తిరుమలలో అదేపనిగా చేస్తున్నారు. ఏదైనా ఒక మంచి కార్యక్రమం వస్తే దాన్ని అడ్డుకుంటున్నారని దుయ్యబట్టారు.. కొత్త కార్యక్రమాలను ఇంకా బాగా చేసేందుకు సలహాలు సూచనలు ఇవ్వడం లేదు.. భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు సలహాలు ఇవ్వరు.. కానీ, ఎదో ఒక బురద చల్లి.. వాతావరణాన్ని కలుషితం చేసేందుకే వైసీపీ నేతలు పనిచేస్తున్నారు.. బ్రహ్మోత్సవాల సమయంలో ఒక రకమైన నిందలు వేశారు.. ముక్కోటి ఏకాదశి నాడు మరో రకంగా చేశారు.. ఒంటిమిట్టలో గతంలో ఎన్నడూ లేనంత విధంగా కోదండ రామస్వామి కళ్యాణాన్ని చేస్తుంటే గోశాల గురించి మాట్లాడుతున్నారు.. ఇవన్నీ చూస్తుంటే వైసీపీ నాయకులకు ఈ ప్రభుత్వం మీద నిందలు మోపడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు కనిపిస్తోంది అని మండిపడ్డారు.

# పాతబస్తీ మెట్రో పనులపై హైకోర్ట్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్ మెట్రో 2వ దశ నిర్మాణంపై హైకోర్ట్ కీలక వ్యాఖ్యలు చేసింది. నగరంలోని పాతబస్తీ గుండా నిర్మిస్తున్న మెట్రో మార్గం పనులపై హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఈ పిల్ పై గురువారం విచారణ చేపట్టిన ధర్మాసనం.. పలు వ్యాఖ్యలు చేసింది. నగరం అభివృద్ధిలో భాగంగా రవాణా మార్గాలు అవసరమే అయినప్పటికీ.. చారిత్రక కట్టడాలు కూడా అంతే అవసరం అని తెలిపింది. మెట్రో నిర్మాణాల్లో భాగంగా చారిత్రక కట్టడాలకు ఎలాంటి నష్టం చేయకూడదని వ్యాఖ్యానించింది. పురావస్తుశాఖ గుర్తించిన కట్టడాల వద్ద ఎలాంటి పనులు చేపట్టవద్దని తేల్చి చెప్పింది. ఈ వ్యవహారంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారో తెలపాలని ప్రతివాదులకు నోటీసులు జారీ చేసిన న్యాయస్తానం.. తదుపరి విచారణను ఈనెల 22కి వాయిదా వేసింది.

# 450 ఎకరాల్లో ఐటీ నాలెడ్జ్ హబ్: భట్టి విక్రమార్క

హైదరాబాద్ నగరంలోని పుప్పాలగూడ పరిసరాల్లో 450 ఎకరాల్లో ఐటీ నాలెడ్జ్ హబ్ ఏర్పాటు చేయనున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు.



పుప్పాలగూడ భూముల్లో ఐటీ హబ్ ఏర్పాటుపై డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఐఏఎస్‌లు, రెవెన్యూ, స్పెషల్ పోలీస్ సొసైటీలకు కేటాయించిన ఈ భూమిలో ఐటీ హబ్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. "వివిధ సొసైటీలకు 200 ఎకరాల భూ కేటాయింపులను సుప్రీంకోర్టు రద్దు చేసింది. పక్కనే ఉన్న మరో 250 ఎకరాల టీజీఐఐసీ భూములు కలిపి ఐటీ హబ్ ఏర్పాటు చేస్తాం. ఈ ఐటీ నాలెడ్జ్ హబ్‌తో 5 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి" అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# కుంభమేళాలో కుల వివక్ష చూపించారు.

కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం కోసం పోరాటం కొనసాగిస్తుంది : మీనాక్షి నటరాజన్

నేషనల్ హెరాల్డ్ కేసు చార్జ్‌షీట్‌లో రాహుల్ గాంధీ, సోనియాగాంధీల పేర్లు చేర్చడంపై కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే గురువారం హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ముందు కాంగ్రెస్ నేతలు ధర్నాకు దిగారు. ఈ ధర్నాలో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ వెంకట్, మాజీ ఎంపీ విహెచ్‌తో పాటు తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ, కాంగ్రెస్ పార్టీ తప్పుడు వ్యవహారాలపై పోరాటం చేస్తుందని ప్రకటించారు. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్ర మోడీకి తగిన సందేశాన్ని పంపినట్లు ఆమె తెలిపారు. "బీజేపీని ఓడగొట్టడమే మా లక్ష్యం," అని ఆమె చెప్పారు.

మీనా నటరాజన్ మాట్లాడుతూ, "మోడీ సర్కార్ కక్షపూరిత రాజకీయాలు చేస్తూ, రాహుల్ గాంధీకి నోటీసులు ఇచ్చింది. ఇప్పుడు దేశంలో ఆందోళన పరిస్థితి నెలకొంది. భవిష్యత్తు తరానికి మంచి జరుగుతుందో లేదో అనే భయం ప్రజల మదిలో పెరిగింది." ఆమె కుంభమేళా సందర్భంలో కూడా కుల వివక్ష చూపించారని మండిపడ్డారు. "హిందూ రాష్ట్రంలో పేద గుడిసెలో నివసించే ప్రజలను చెత్త వేసేదగ్గర, డంపింగ్ యార్డ్ వద్ద ఉంచుతారు. ఈ సమయములో వారు హిందువులా కాకుండా మానవత్వాన్ని కోల్పోతారు," అంటూ ఆమె అన్నారు.

పేద ప్రజల పక్షాన నిలబడినప్పుడు, కేంద్రం వారిని ఈడీ కేసులతో వేధించడంతో పాటు విచారణలు పెట్టి హరితమైన పరిస్థితులను తయారు చేస్తుందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో కులగణన , ఎస్సీ వర్గీకరణలాగా రాహుల్ గాంధీ దేశమంతటా ఇదే విధానం కోరుకుంటున్నారని ఆమె తెలిపారు. ఈ దేశంలో సమానత్వాన్ని, సామాజిక న్యాయం అందించాలంటే కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని ఆమె అన్నారు.

నేషనల్ హెరల్డ్, ఒక నాన్ ప్రాఫిట్ సంస్థగా, అవినీతి లావాదేవీలు జరపలేదని చెప్పడం వాస్తవమేనని, కానీ ఈడీ మాత్రం మనీలాండరింగ్ కేసులు ఎక్కించేసిందని ఆమె మండిపడ్డారు. ఇటువంటి పరిస్థితులు గతంలో కూడా ఉండే, అప్పట్లో ఇందిరా గాంధీ పోరాటం చేశారు. ఇప్పుడు మన వంతు అని ఆమె వ్యాఖ్యానించారు.

ట్రంప్ నిర్ణయాలపై మోడీ ఎందుకు మౌనంగా ఉంటున్నారు? ఆయన ట్రంప్ స్నేహితుడే కదా. అయితే, ట్రంప్ నిర్ణయాలతో దేశానికి నష్టం జరుగుతుంటే మోడీ ఎందుకు మాట్లాడకుండానే ఉంటారు? అని ఆమె ప్రశ్నించారు. ధనికుడు అయినా, పేదుడు అయినా, వారి ఓటు విలువ ఒక్కటే అని, సామాజిక న్యాయం అందరికీ సమానంగా అందాలంటే, కొత్త నినాదంతో ముందుకు సాగాలన్నారు అదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆమె తెలిపారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే మా పోరాటమని ఆమె ఉద్ఘాటించారు.

# ఆనాడు బ్రిటిష్ వాళ్లకే భయపడలే.. మీరేంత..? - డిప్యూటీ సీఎం భట్టి

కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఈడీ తప్పుడు కేసులు పెట్టిందని.. కాంగ్రెస్ ను చూసి బీజేపీ భయపడుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ పేర్లను చేర్చడాన్ని నిరసిస్తూ టీపీసీసీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ మేరకు హైదరాబాద్ ఈడీ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. సోనియా, రాహుల్ పై పెట్టిన కేసులకు భయపడి ధర్నా చేయడం లేదని.. ప్రజాస్వామ్యం కోసం పోరాటం చేస్తున్నామని చెప్పారు. దేశ స్వాతంత్ర్యం కోసం నెహ్రూ నేషనల్ హెరాల్డ్ పత్రిక పెట్టారు. ఆ నేషనల్ హెరాల్డ్? పేపర్?ను చూసి బీజేపీ భయపడుతోందన్నారు. ఇందిరా, రాజీవ్ దేశం కోసం త్యాగం చేశారు. గాంధీ ఫ్యామిలీ అనాడు బ్రిటిష్ వాళ్లకే భయపడలేదు.. అలాంటిది మోడీ ఎంత అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సోనియా, రాహుల్ కేసులకు భయపడే వ్యక్తులు కాదన్నారు. బీజేపీ తన కీలుబొమ్మ ఈడీతో కాంగ్రెస్?ను భయపెట్టాలనుకుంటే అది జరిగే పని కాదని స్పష్టం చేశారు. తెలంగాణ మాదిరిగా దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని కేంద్రాన్ని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. రాహుల్ డిమాండ్?కు ప్రధాని మోడీ భయపడ్డారు. అందుకే కులగణన టాపిక్ డైవర్ట్ చేసేందుకు రాహుల్, సోనియాలపై తప్పుడు కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో సంక్షేమ పాలన చేస్తున్నామని.. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా కులగణన మేం చేసి చూపించామన్నారు. బలహీన వర్గాల లెక్కలు ఎంతో తీసి.. వారి ఫలాలు వారికే దక్కాలే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అధికారం ఉన్నా లేకపోయినా కాంగ్రెస్ ప్రజాస్వామ్యం కోసం పోరాటం చేస్తోందన్నారు.

# తెలంగాణకు భారీ పెట్టుబడి ఒప్పందం

తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం జపాన్ పర్యటనలో కీలక పెట్టుబడి ఒప్పందాన్ని కుదుర్చుకుంది. జపాన్‌కు చెందిన ప్రముఖ వ్యాపార సంస్థ మారుబెనీ కార్పొరేషన్, హైదరాబాద్‌లో అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీలో 600 ఎకరాల్లో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు చేయడానికి రూ. 1,000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో ముందుకొచ్చింది.

ఈ పార్క్‌లో ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్, డిఫెన్స్ వంటి రంగాల్లో పరిశ్రమలు స్థాపించనున్నాయి. దీని ద్వారా రాష్ట్రంలో సుమారు 30,000 ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయి. మారుబెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టోక్యోలో కలసి, ఈ ప్రాజెక్టుకు సంబంధించిన లెటర్ ఆఫ్ ఇంటెంట్‌పై సంతకాలు చేశారు

ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఫ్యూచర్ సిటీ భారతదేశంలో మొట్టమొదటి నెట్ జీరో సిటీగా అభివృద్ధి చెందుతుందని, మారుబెనీ వంటి సంస్థలు పెట్టుబడులు పెట్టడం రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. మారుబెనీ నెక్స్ట్ జనరేషన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దై సకాకురా గారు, తెలంగాణలో పెట్టుబడులకు ఆసక్తి వ్యక్తం చేశారు

మారుబెనీ కార్పొరేషన్ ప్రపంచవ్యాప్తంగా 65 దేశాలలో 410కి పైగా గ్రూప్ కంపెనీలతో వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఆహారం, వ్యవసాయ ఉత్పత్తులు, లోహాలు, గనులు, ఇంధనం, విద్యుత్, కెమికల్స్, మౌలిక సదుపాయాలు, ఫైనాన్స్ లీజింగ్, రియల్ ఎస్టేట్, ఏరోస్పేస్, మొబిలిటీ వంటి రంగాలలో ఈ కంపెనీ అగ్రగామిగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా సుమారు 50,000 మంది ఉద్యోగులను నియమించింది.

ఈ ఒప్పందం ద్వారా తెలంగాణలో పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెరిగి, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి తోడ్పడనుంది.

# ప్రధాని మోడీ పర్యటన ఖరారు..

రాజధాని అమరావతి నిర్మాణాల పునఃప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన ఖరారైంది. మే 2న సాయంత్రం 4 గంటలకు రాజధాని పనులను ప్రధాని ప్రారంభించనున్నారు. పునఃప్రారంభోత్సవ కార్యక్రమం కోసం సచివాలయం వెనక బహిరంగ సభ వేదికను ఏపీ సర్కారు ఎంపిక చేసింది. ఇందుకోసం ఇప్పటికే ప్రభుత్వం ఏర్పాట్లు ప్రారంభించింది. ప్రధాని పర్యటన ఏర్పాట్ల కోసం మంత్రుల కమిటీని ప్రభుత్వం నియమించింది. మరోవైపు భద్రతా ఏర్పాట్లను ఎస్పీజీ బృందం పర్యవేక్షిస్తోంది.

రాజధాని నిర్మాణాల పునఃప్రారంభోత్సవ కార్యక్రమంకు 5 లక్షల మంది హాజరవుతారనే అంచనాతో ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి ప్రజలు హాజరయ్యేలా కార్యాచరణ రూపొందించారు. ప్రముఖులు, ప్రజలు సభా ప్రాంగణానికి చేరుకునేలా 9 రహదారులను గుర్తించామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు. రహదారులపై వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామని వెల్లడించారు.

## రాచకొండ పోలీస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ 2025 క్యాలెండర్ ఆవిష్కరించిన కమిషనర్



**మల్లాపూర్, 17 ఏప్రిల్, (క్రాంతిన్యూస్ ):** రాచకొండ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఆర్,పి.సి.సి.ఎస్ (రాచకొండ పోలీస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ) 2025 క్యాలెండర్‌ను రాచకొండ పోలీస్ కమిషనర్, ఆర్‌పిసిసిఎస్ అధ్యక్షుడు సుధీర్ బాబు, ఐపీఎస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్‌పిసిసిఎస్ కు సంబంధించిన ఆర్థిక సంవత్సరం 2024-25 ఆడిట్‌ను త్వరితగతిన ప్రారంభించి, సభ్యులకు థ్రిఫ్ట్ పైన వడ్డీ, షేర్‌లపై డివిడెండ్ త్వరలో అందజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ ప్రెసిడెంట్ శివ కుమార్ (Addl. DCP, Admin), ట్రెజరర్ బాలరాజ్, డైరెక్టర్లు సంగి వలరాజు, రవీందర్ రెడ్డి, సువర్ణ, లక్ష్మీ ప్రసన్న, సొసైటీ అకౌంట్స్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

## గిరిజన విశ్వవిద్యాలయం తొలి వీసీ ప్రొఫెసర్ వై.ఎల్. శ్రీనివాస్‌ని సన్మానించిన ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**మల్లాపూర్, 17 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ):** సమ్మక్క-సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం తొలి వైస్‌ఛాన్సలర్‌గా నియమితులైన ప్రొఫెసర్ వై.ఎల్. శ్రీనివాస్ ని హబ్సిగూడ లో సన్మానించారు.హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో ఇంగ్లీషు విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ సభ్యుడిగా, ఆరోరా ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ అకాడమీలో వైస్‌ఛాన్సలర్‌గా ఆయన ప్రస్తుతం కొనసాగుతున్నారు. శాతవాహన, పాలమూరు విశ్వవిద్యాలయాల్లో బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గాను బాధ్యతలు నిర్వర్తించారు అని నేషనల్ అసెసమెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్(న్యాక్)కు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడిగాను పనిచేశారు. వీసీగా నియమితులైన ప్రొఫెసర్ వై.ఎల్. శ్రీనివాస్ కి అభినందనలు తెలిపారు. ఆయన అనుభవం గిరిజన విశ్వవిద్యాలయం పురోభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సురేష్ కుమార్, బీజేపీ నాయకులు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## తన కూతురు వివాహానికి కెటి ఆర్ ను ఆహ్వానించిన ఎమ్మెల్యే బీఎల్ఆర్



మల్లాపూర్, 17 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): ఈ నెల 20వ తేదీన తన కూతురు వివాహానికి రావాల్సిందిగా బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ని బంజారా హిల్స్ లోని నంది నగర్ లోని వారి నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక నీ అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి .

## తొర్రూర్,అన్నారం, హైద్రాబాద్ బస్సు ను సద్వినియోగం చేసుకోవాలి తొర్రూర్ డిపో మేనేజర్ పద్మావతి




**పర్వతగిరి, 17 ఏప్రిల్( క్రాంతిన్యూస్ ):** పర్వతగిరి,వర్ధన్నపేట మండలాల కొన్ని గ్రామాల ప్రజల సౌకర్యార్థం తొర్రర్ నుండి వర్ధన్నపేట మీదుగా వెళ్లే బస్సు ను ప్రముఖ యాత్ర స్థలం అన్నారం,రావూరు, కొత్తూరు,ల్యాబర్తి,వర్ధన్నపేట, నందనం,జాఫర్ గడ్ నుండి హైద్రాబాద్ కు నడుపుతున్నట్టు తెలిపారు. ఈ బస్సు తొర్రుర్ బస్ స్టాండ్ నుండి మధ్యాహ్నం 12.30 కు బయలు దేరి అన్నారం కు 1.00 గంటలకు హైద్రాబాద్ కు సాయంత్రం 7.00గంటలకు నైట్ హల్ట్ అయి.తెల్లారి ఉదయం 5.00 గంటలకు బయలు దేరి ఇదే రూట్ లొ 12.00 గంటలకు తొర్రుర్ చేరుకుంటు%శీ%దని తెలిపారు.ఈ రూట్ లొ ప్రయాణికులు అదికంగా ప్రయాణం చేసి రూట్ ను కాపాడు కోవాలని వారూ కోరారు.వర్ధన్నపేట నుండి నెక్కొండ,నర్సంపేట వెళ్లే ప్రయాణికులు రావూరు లొ దిగి తోర్రర్ నుండి అన్నారం రావూరు మీదుగా వెళ్లే నర్సంపేట బస్సు లొ వెళ్ళవచ్చు అని,ఆ రూట్ లొ ప్రతి 20 నిముషాలకు ఒక బస్సు నడుస్తో%శీ%దని తెలిపారు. ఈ సందర్భంగా తోర్రర్ డిపో మేనేజర్ పద్మావతి కి పర్వతగిరి,వర్ధన్నపేట మండలాల నుండి వెళ్లే ఆయా గ్రామాల ప్రజలు ధన్యవాదములు తెలియజేసారు.


# కేసిఆర్ తెలంగాణకు శ్రీ రామరక్ష

**-పర్వతగిరి మండల బి ఆర్ ఎస్ పార్టీ సత్తా చూపిద్దాం**
**-స్థానిక ఎన్నికలు పెట్టే దమ్ము ఈ ప్రభుత్వానికి లేదు**
**-అబద్ధాలు అంటేనే కాంగ్రెస్ అడ్డా**
**-రజతోత్సవ సభను విజయవంతం చేయండి-**



**పర్వతగిరి, 17 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ):** వర్ధన్నపేట నియోజకవర్గంలోని పర్వతగిరి మండలంలో దౌలత్ నగర్, పర్వతగిరి, కల్లెడ, అన్నారం ఎంపీటీసీ పరిధిలోని గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో జరిగిన సన్నాహక సమావేశంలోమాజీ వైస్ ఎంపీపీ, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో మండల ఇంచార్జి తెలంగాణ ఉద్యమకారుడు మాజీ వరంగల్ గ్రేటర్ మున్సిపాలిటీ కార్పొరేటర్ చింతల యాదగిరి ముఖ్య నాయకులకు పిలుపునిచ్చిన ముఖ్య నాయకులు, కార్యకర్తల సన్నాహక సమావేశంలో మాజీ కార్పొరేటర్ చింతల యాదగిరి మాట్లాడుతూ. ఏప్రిల్ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభను కెసిఆర్ పండుగలా నిర్వహించబోతున్నారని ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పర్వతగిరి మండల ఇంచార్జి ఉద్యమకారుడు మాజీ వరంగల్ గ్రేటర్ మున్సిపాలిటీ కార్పొరేటర్ చింతల యాదగిరి మాట్లాడుతు27 న జరిగే బీఆర్ఎస్ భారీ బహిరంగ సభకు ముఖ్య కార్యకర్తలు తరలిరావాలని, ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి తెలిపారు.ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం పాలన ఎలా ఉందో ప్రజల్లో చర్చ నడుస్తుందని తెలిపారు.పార్టీ రజతోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఎగరవేయాలని తెలిపారు.గ్రామ పంచాయతీ రాజ్ వ్యవస్థ పూర్తిగా పడకేసిందని,బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు పచ్చగా కళకళలాడిన పల్లే ప్రకృతి వనం ఇప్పుడు ఎండిపోయాయని తెలిపారు. పల్లె ప్రకృతి వనాలు నరికేసిన పట్టించుకునే నాథుడు లేడని అన్నారు. పర్వతగిరి సొసైటీ అధ్యక్షులు యం. మనోజ్ కుమార్ మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి పథకం కింద మనం చీరతో పాటు లక్ష చెక్కు ఇచ్చే వాళ్ళంమని తెలిపారు. అధికారంలోకి రావడం కోసం దళితులకు, రైతులకు మాయమాటలు చెప్పిరని, పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధి మీద ప్రణాళిక లేదని, పారిశుధ్యం మీద శ్రద్ధ లేదని తెలిపారు. కేసీఆర్ ఆనవాళ్లు చెరుపుదాం అనే ఆరాటమే తప్పితే అభివృద్ధి మీద దృష్టి లేదని,రైతు బంధు లేదు, రుణమాఫి లేదు పూర్తిగా అమలు కాలేదని ఒకప్పుడు సక్రమంగా వచ్చిన రైతుబంధు ఇప్పుడు ఎందుకు రావడం లేదని అన్నారు. ఇది వాయిదాల ప్రభుత్వం తప్ప అభివృద్ధి చేసే ప్రభుత్వం కాదని తెలిపారు..

## మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి. బిఆర్ఎస్ నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్.



**పాలకుర్తి, 17 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ):** పాలకుర్తి, దేవరుప్పుల గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు, బిఆర్ఎస్ జనగామ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ఈ సోమవారం 21 తేదిన పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో గల బృందవన్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొంటారని తెలిపారు. ఈ జాబ్ మేళాకు 100 పైగా వివిధ కంపెనీలు రానుండగా, 5 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఎంతో మంది ఉన్నత చదువులు చదివి నిరుద్యోగులగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి ఉపాధి కల్పించడం కొరకు వివిధ కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత నిరుద్యోగులు వారి ప్రతిభకు పదును పెడితే ఉద్యోగాలు అవే వెతుక్కుంటూ వస్తాయని తెలిపారు. ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయిన వారికి ఆయా కంపెనీలు శిక్షణ ఇస్తారని తెలిపారు. ఈ జాబ్ మేళాకు పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ, బీటెక్, ఫార్మసీ, డిప్లమో అర్హత గల 18 సంవత్సరాలు పైబడిన యువతి, యువకులు అర్హులని తెలిపారు. మరిన్ని వివరాలకు 8978710201 ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి తెలుసుకోవాలని సూచించారు. నిరుద్యోగ యువతీ, యువకులు పెద్ద ఎత్తున జాబ్ మేళాలో పాల్గొని సద్వినియోగం చేసుకోగలరు.

## రైతులకు పంట నష్ట పరిహారం ఇవ్వాలని మంత్రికి సీపీఎం వినతి



**మద్దూరు, 17 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ):** మండల పరిధి లోని ఖాజీపూర్ గ్రామానికి భూ భారతి ప్రారంబానికి వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి సీపీఎం మండల బృందం ఇటీవలి కాలం లో వడగళ్ళవాన నందిపాడ్, పల్లెర్ల, లక్కాయపల్లి తదితర గ్రామాల్లో అకాల వర్షం వాడగాళ్ళు పడి చేతికి వచ్చిన వరి పంట పూర్తిగా నష్ట పోయి రైతులకు అపార నష్టం కల్గింది అలాగే బుగర్బ జలాలు ఇంకి పోయి వేసిన పంటలు ఎండిపోయి రైతులు పెట్టిన పెట్టుబడి కూడ చేతి రావడం లేదని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. పంటలు నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని వినతి పత్రం లో కోరారు. కార్యక్రమం లో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మొహ్మద్ అలీ, డివైఎఫ్ఐ జిల్లా ఉపద్యక్షులు భారత్ కుమార్, భీమప్ప, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## చలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి





మెదక్ 17 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): ఈ నేల 27 న వరంగల్ లో నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సర రజతోత్సవ వేడుకలు మెదక్ జిల్లా నుండి భారీగా సన్నాహాలు నిర్విస్తున్న మెదక్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎంఎల్ఏ పద్మ దేవేందర్ రెడ్డి, ఈ సందర్భంగా యువజన విభాగం ఆధ్వర్యంలో గోడ పోస్టర్ ను ఆవిష్కరించిన పద్మ దేవేందర్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ పార్టీ తరపున ఏలాంటి పిలుపునిచ్చిన మెదక్ జిల్లా నుండి ముందు వరుసలో ఉండి విజయవంతం చేస్తామని తెలిపారు ఈరోజు వాల్ పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పట్లోరి రాజు, శంకర్, సోషల్ మీడియా కన్వీ నర్ రాజకుమార్, టిఆర్ఎస్ కన్వీనర్ ఇమ్మడి నరేష్ పోతరాజు రాజు, తాళ్ళ అజయ్ గౌడ్, కుమార్ యాదవ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

KR TV క్రాంతి
ఆంధ్రప్రదేశ్
epaper.krtvnews.com

# ఏపీలో అమల్లోకి వచ్చిన ఎస్సీ వర్గీకరణ..

## - ఏ గ్రూపులో ఏ కులాలు ఉన్నాయి?..

## -రిజర్వేషన్ ఏంతంటే?




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో ఎన్నికల హామీని నిలబెట్టుకుంది.. ఈ మేరకు ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన ఆర్డినెన్స్ జారీ చేసింది.

రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ దాదాపు 30 ఏళ్ల తర్వాత అన్ని అడ్డంకులు దాటుకుని అమల్లోకి వచ్చింది. రాష్ట్ర గవర్నర్ ఆమోదంతో, న్యాయశాఖ కార్యదర్శి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. వెంటనే రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ 2025 అమల్లోకి వచ్చింది. కొత్త నియామకాలు, ఉద్యోగాల పదోన్నతులు, విద్యా సంస్థల్లో ప్రవేశాలకు ఇది వర్తిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లోని బ్యాక్‌లాగ్ పోస్టులను కూడా ఈ వర్గీకరణ ద్వారా భర్తీ చేస్తారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు, కేంద్రం ఆధీనంలోని సంస్థలకు ఇది వర్తించదు.

గత ఏడాది ఆగస్టులో సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే రాష్ట్రాలకు ఎస్సీ వర్గీకరణపై

రాజ్యాంగపరమైన అధికారం ఉందని తెలిపింది. ఆయా వర్గాల వెనుకబాటుతనం ఆధారంగా నిర్ణయం తీసుకోవచ్చని తెలిపింది. వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో వర్గీకరణ అమలు చేస్తామని ప్రకటించారు. దీని కోసం విశ్రాంత ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్ర నేతృత్వంలో ఒక కమిషన్ ఏర్పాటు చేశారు. ఈ కమిషన్ రాష్ట్రమంతా తిరిగి ప్రజల నుంచి వినతులు స్వీకరించిన సంగతి తెలిసిందే.. ఉద్యోగాల భర్తీ, ప్రమోషన్లు, పథకాల అమలును పరిశీలించింది. ఎస్సీ వర్గీకరణకు సంబంధించి ఐదు నెలల అధ్యయనం తర్వాత రాజీవ్ రంజన్ మిశ్ర కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి 360 పేజీల నివేదికను ఇచ్చింది. ఆ నివేదికను ప్రభుత్వం వెంటనే ఆమోదించింది.. అంతకు ముందు 2000లో అప్పటి టీడీపీ ప్రభుత్వంలోనే ఎస్సీ వర్గీకరణ జరిగింది.

ఈ వర్గీకరణ ద్వారా 59 ఉప కులాలకు లబ్ధి చేకూరనుంది. షెడ్యూల్డ్ కులాలన్నింటికీ విద్య, ఉద్యోగాల్లో సమాన అవకాశాలు కల్పించడమే లక్ష్యం అంటున్నారు. 'గ్రూప్-1 కింద రెల్లి, ఉపకులాలు (12 కులాలు) చేర్చి 1% రిజర్వేషన్, గ్రూప్-2 కింద మాదిగ, ఉపకులాలు (18 కులాలు) చేర్చి 6.5% రిజర్వేషన్, గ్రూప్-3 కింద మాల, ఉపకులాలు (29 కులాలు) చేర్చి 7.5% రిజర్వేషన్' కేటాయించారు. ఈ లెక్కల కోసం 2011 జనాభా లెక్కలను తీసుకున్నారు. ప్రస్తుతం రాష్ట్రాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని వర్గీకరణ అమలు చేస్తారు. భవిష్యత్తులో జనాభా లెక్కలు మారితే, జిల్లాను యూనిట్‌గా తీసుకునే అవకాశం ఉంది అని ప్రభుత్వం తెలిపింది. కూటమి ప్రభుత్వం గతేడాది జూన్‌లో అధికారంలోకి వచ్చింది. ఎనిమిదిన్నర నెలల్లోనే ఎస్సీ వర్గీకరణను అమలు చేసింది.

2024 ఆగస్టు 1న ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వగానే.. 2024 నవంబరు 7న అమలుకు ఏపీలో కార్యాచరణపై ప్రకటన చేశారు. 2024 నవంబరు 15న రాజీవ్ రంజన్ మిశ్ర ఏకసభ్య కమిషన్ నియమించగా.. రాష్ట్రవ్యాప్తంగా పర్యటించిన తర్వాత 2025 మార్చి 10న ప్రభుత్వానికి ఏకసభ్య కమిషన్ నివేదిక సమర్పించారు. 2025 మార్చి 20న కమిషన్ నివేదికకు శాసనసభ ఆమోదం తెలపగా.. 2025 ఏప్రిల్ 14న జాతీయ ఎస్సీ కమిషన్ నుంచి సంబంధిత ఫైల్ రాష్ట్ర ప్రభుత్వానికి చేరింది. 2025 ఏప్రిల్ 15న ముసాయిదా ఆర్డినెన్స్‌కు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.. 2025 ఏప్రిల్ 16న ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం తెలిపారు. ఈ మేరకు తాజాగా 2025 ఏప్రిల్ 17న ఆర్డినెన్స్-2025 గెజిట్ విడుదల చేసింది.

# కోర్టు ఆన్‌లైన్ విచారణలో

## అనధికారికంగా లాగిన్

కోర్టు విచారణ సందర్భంగా అనధికారికంగా లాగ్‌ఇన్ అయ్యి విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తులపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ వ్యక్తులను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని రిజిస్ట్రీని ఆదేశించింది. వైసీపీ నేత వల్లభనేని వంశీ బెయిల్ పిటిషన్‌పై ప్రాసిక్యూషన్ తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపిస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. తన వాదనలకు అవరోధం కలిగించడంపై లూథ్రా అసంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో న్యాయమూర్తి జస్టిస్ టి.మల్లిఖార్జునరావు ఆన్‌లైన్ విచారణను అర్ధంతరంగా ముగించారు. పిటిషన్లపై ఈ నెల 23న వాదనలు వింటామని ప్రకటించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి కృష్ణాజిల్లా గన్నవరం టీడీపీ కార్యాలయంపై వల్లభనేని వంశీ, అతని అనుచరులు మూకదాడి చేసి వాహనాలను తగలబెట్టడంతోపాటు పలువురిపై దాడి చేసి గాయపర్చారు. పార్టీ కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్ సత్యవర్ధన్‌ను కులం పేరుతో దూషించారు. సత్యవర్ధన్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పలువురిని నిందితులుగా చేరుస్తూ 2023 ఫిబ్రవరి 22న గన్నవరం పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న వంశీకి బెయిల్ ఇచ్చేందుకు ట్రయల్ కోర్టు నిరాకరించడంతో హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఇదే కేసులో నిందితుడి ఉన్న గొంతెన రాజ్‌కుమార్ బెయిల్ పిటిషన్‌ను ఎస్సీ, ఎస్టీ కేసులను విచారించే విజయవాడ ప్రత్యేక కోర్టు కొట్టివేసింది. నిందితుడికి ఎస్సీ, ఎస్టీ చట్టం కింద పోలీసులు నమోదు చేసిన సెక్షన్లు వర్తించవనడాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో క్రిమినల్ రివిజన్ కేసును సీఐడీ దాఖలు చేసింది. ఈ రెండు వ్యాజ్యాలు గురువారం హైకోర్టులో విచారణకు వచ్చాయి.




# నాడు మట్టి కొట్టారు... నేడు సున్నం కొట్టడానికి వస్తున్నారు



'చెంబుడు నీళ్లు, గుప్పెడు మట్టి... ఇదే అమరావతికి ప్రధాని మోదీ చేసిన సాయం. ఆనాడు గాలి మోటార్లో తిరిగి ఆంధ్రుల నెత్తిమీద మట్టి కొట్టారు. ఇప్పుడు మళ్లీ సున్నం కొట్టడానికి వస్తున్నారు. నిజంగా అమరావతిపై మోదీకి చిత్తశుద్ధి ఉంటే తొమ్మిదేళ్లుగా గాడిదలు కాశారా?' అంటూ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. గురువారం ఎక్స్ వేదికగా ఆమె స్పందించారు. ప్రధాని నరేంద్ర మోదీ వైఖరిని తీవ్రంగా తప్పు పట్టిన ఆమె... విభజన హామీలన్నింటినీ అమలు చేస్తామని ప్రకటించాలని డిమాండ్ చేశారు. "ఆత్మగౌరవం అమరావతిని 'మోదీ శంకుస్థాపనల ప్రాజెక్టు'గా మార్చేశారు. రాజధాని నిర్మాణంపై బీజేపీ చేస్తున్నది ఘరానా మోసం. రాష్ట్రానికి చేసింది ద్రోహం. పోలవరం ఎత్తును తగ్గించి తీరని అన్యాయం చేసి... రూ.15 వేల కోట్లు అప్పు ఇచ్చి రాజధానిని ఉద్ధరించినట్లు గొప్పలు చెప్పడం సిగ్గుచేటు. రాజ?ధాని పనులపై ఒక్కనాడైనా బాధ్యతగా అడిగారా? గత వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడుతుంటే వేడుక చూసింది మీరు కాదా? ఇది తప్పని మీ దత్తపుత్రుడిని ఎందుకు వారించలేదు? ఢిల్లీని మించిన రాజధానిని కట్టిస్తామని ఇచ్చిన హామీని మరచిపోయారా? ఇచ్చిన హామీలన్నీ బుట్టదాఖలు చేసి ఇప్పుడు మళ్లీ ఏముఖం పెట్టుకుని వస్తున్నారో సమాధానం చెప్పాలి. ఏపీ నూతన రాజధాని నిర్మాణానికి కేంద్రమే పూర్తి నిధులు ఇవ్వాలి. పదేళ్లు ప్రత్యేక హోదా ఇస్తామని ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి. పోలవరం ప్రాజెక్టు ఎత్తు 45.72 మీటర్లా..? లేక 41.15 మీటర్లా? మోదీ క్లారిటీ ఇవ్వాలి. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ సెయిల్‌లో విలీనం, కడప ఉక్కు నిర్మాణం, పారిశ్రామిక కారిడార్ వంటి పెండింగ్ విభజన హామీలన్నింటిపై మీ వైఖరి తేల్చాలి" అని షర్మిల డిమాండ్ చేశారు.

# తన్నులు తినడానికైనా సిద్ధమని భూమన అంటుంటే..

# రోజా రియాక్షన్ చూడండి..!



తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న గోశాలలో ఇటీవల ఆవులు మరణించాయనే ఆరోపణలు వచ్చాయి. గోశాలలో సరైన నిర్వహణ లేకపోవడం వల్లే పెద్ద సంఖ్యలో ఆవులు చనిపోతున్నాయని టీటీడీ మాజీ ఛైర్మన్, వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి విమర్శించారు. గత మూడు నెలల్లోనే 100కు పైగా ఆవులు మరణించాయని ఆయన ఆరోపించారు. మరోవైపు, అధికార తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ఈ ఆరోపణలను ఖండించింది. గోశాలలో ఆవులు అనారోగ్యం వల్లే మరణించాయని, వైసీపీ కావాలనే రాజకీయ దురుద్దేశంతో తప్పుడు ప్రచారం చేస్తోందని టీడీపీ నాయకులు అంటున్నారు.

సవాళ్లు, ప్రతి సవాళ్ల మధ్య తిరుపతిలోని గోశాలను సందర్శించడానికి భూమన కరుణాకర్ రెడ్డి ప్రయత్నించారు. ఎంపీ గురుమూర్తి, మాజీ మంత్రి ఆర్కే రోజా సహా.. పలువురు నేతలు గోశాల సందర్శనకు వెళ్లగా.. పోలీసులు అడ్డుకున్నారు. దీంతో భూమన కరుణాకర్ రెడ్డి తిరుపతిలో నడి రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. పోలీసులు తనను గోశాలకు వెళ్లనివ్వకుండా అడ్డుకుంటున్నారని.. ప్రభుత్వం గోశాలలో జరుగుతున్న వాస్తవాలను దాచిపెట్టాలని చూస్తోందని ఆరోపించారు. రోడ్డుపై పడుకుని ఆయన నిరసన వ్యక్తం చేశారు. టీటీడీ గోశాలకి రమ్మని సవాల్ విసిరిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఫోన్ చేస్తే కట్ చేస్తున్నారని ఫైరయ్యారు. ఇవాళ అటో ఇటో తేలిపోవాలని.. తెలుగుదేశం పార్టీ వాళ్ల చేతుల్లో తాను తన్నులు తినటానికి కూడా సిద్ధమని భూమన వ్యాఖ్యానించారు.

అక్కడే ఉన్న ఆర్కే రోజా భూముల కామెంట్లపై వెంటనే స్పందించారు. తన్నులు ఎందుకు తింటారని భూమనను ప్రశ్నించారు. దానికి తామేందుకు ఒప్పుకుంటామని భూమనతో వ్యాఖ్యానించారు.' ఎందుకు..? మీరు తన్నులు తినేందుకు మెమేందుకు ఒప్పుకుంటాం. భలే చెబుతారు మీరు..' అంటూ రియాక్ట్ అయ్యారు. టీడీపీ నేతలు ప్రెస్‌మీట్లు పెట్టి, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి సవాల్ చేస్తేనే ఇక్కడి వరకు వచ్చామని అన్నారు. దమ్ము, ధైర్యం లేనోళ్లంతా తమకు సవాల్ చేస్తున్నారని రోజా మండిపడ్డారు.

అనంతరం అక్కడే మీడియాతో మట్లాడిన రోజా డిప్యూటీ సీఎం పవన్‌పై తీవ్ర స్థాయిలో ఫైరయ్యారు. నీకు, నీ అన్నకు ప్యాకేజీలు, పదవులు ఇచ్చే నోరు పెగలదా? అని ప్రశ్నించారు. సనాతన ధర్మం గురించి మాట్లాడే పవన్.. ఎక్కడో ఏదో జరిగితే రియాక్ట్ అయ్యే పవన్ పవిత్రమైన తిరుమలలో గోవులు చనిపోతుంటే ఎందుకు స్పందించటం లేదని నిలదీశారు. సనాతన ధర్మంలో గోమాతలు చనిపోతుంటే పవన్ స్పందించకపోవటం దారుణమన్నారు. దేవుడితో పెట్టుకుంటే ఏం జరుగుతుందో చంద్రబాబుకు తెలుసునని.. ఇటీవల పవన్ కూడా రుచి చూశాడని ఘాటు వ్యాఖ్యలు చేశారు. తమను నిర్భందాలతో అడ్డుకోలేరని.. అసలు నిజాలు వెలుగులోకి తీసుకొస్తామన్నారు.

# ఏపీ సర్కార్ గుడ్‌ఫ్రైడే కానుక..

### ఒక్కొక్కరికి నెలకు రూ.5 వేలు, చంద్రబాబు గ్రీన్ సిగ్నల్



గుడ్‌ఫ్రైడేకు ముందు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని పాస్టర్లకు శుభవార్త అందించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ.. నెలకు రూ.5,000 గౌరవ వేతనం విడుదల చేయడానికి ఆమోదం తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పాస్టర్లకు గౌరవ వేతనం అందిస్తామని చంద్రబాబు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు.

ఈ హామీని నిలబెట్టుకుంటూ.. రాష్ట్రంలోని 8,427 మంది పాస్టర్లకు గౌరవ వేతనం పెంచారు. 2024 మే నుండి నవంబర్ వరకు ఏడు నెలల కాలానికిగాను దాదాపు రూ.30 కోట్లు విడుదల చేశారు. యువగళం పాదయాత్ర సమయంలో మంత్రి లోకేష్ సైతం పాస్టర్లకు గౌరవ వేతనం అందిస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత.. ప్రభుత్వం తమ హామీని నిలబెట్టుకుంది. తాజా నిధుల విడుదలతో 7 నెలలకు గాను ఒకొక్క పాస్టరుకు రూ.35,000 చొప్పున లబ్ధి చేకూరుతుంది. దీంతో పాస్టర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కాగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని మసీదులలో పనిచేస్తున్న ఇమామ్‌లు, మౌజమ్‌లకు కూడా నెలవారీ గౌరవ వేతనం అందిస్తోంది. ఆర్థికంగా వెనుకబడిన మసీదులలో పనిచేసే వారికి ఈ సహాయం అందుతుంది. ఇమామ్‌లకు నెలకు రూ.10,000 గౌరవ వేతనం అందుతుంది. మౌజమ్‌లకు నెలకు రూ.5,000 ఇస్తున్నారు. రాష్ట్రంలోని ముస్లిం మైనారిటీ వర్గం సంక్షేమానికి ప్రభుత్వం నిబద్ధతతో ఉందని తెలియజేస్తూ.. పెండింగ్‌లో ఉన్న బకాయిలను క్లియర్ చేయడానికి ఈ గౌరవ వేతనాల చెల్లింపును కొనసాగించడానికి నిధులను కేటాయించింది.

ఇక ఏపీలో వక్ఫ్ బోర్డు ఆస్తులను విక్రయిస్తున్నామనే ప్రచారం పూర్తిగా అవాస్తవమని వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ తేల్చిచెప్పారు. బోర్డుకు చెందిన ఆస్తులను కేవలం లీజుకు మాత్రమే ఇస్తామని ఆయన స్పష్టం చేశారు. వక్ఫ్ బోర్డుకు 30 వేల ఎకరాల భూములు ఉన్నాయని.. వాటి ద్వారా వచ్చే ఆదాయంతో పేద ముస్లింల కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ఆయన ప్రకటించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ముస్లింలకు సంక్షేమ పథకాలు అందలేదని, గతంలో ఏదైనా పని చేయాలంటే నిధులు కూడా అందుబాటులో ఉండేవి కావని ఆయన గుర్తు చేశారు. గతంలో ముస్లింలకు ఏదైనా కావాలంటే వక్ఫ్ బోర్డు నుంచే వస్తుందని భావించేవారని ఆయన అన్నారు.

# తొర్రూరు ప్రజా సమస్యలను కచ్చితంగా పరిష్కరిస్తాం.
## -ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రతినిధి బృందం హామీ




**తొర్రూరు, 17 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ):** తొర్రూరు రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని పలు సమస్యల పరిష్కారం కోసం ",తొర్రూరు ప్రాంత ప్రజా సమస్యల పరిష్కార పోరాట వేదిక" ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా నిరాహార దీక్షలు, తొర్రూరు రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లోని, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ముందర, అమరవీరుల స్తూపం దగ్గర రిలే నిరాహార దీక్షలు కొనసాగుతూ ఉన్న విషయం తెలుసుకొని, పాలకుర్తి శాసనసభ్యురాలు వారి ప్రతినిధి బృందాన్ని పంపి, నిరాహార దీక్షలను విరమింప చేయడం జరిగింది.ఈ బృందం ల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యా నాయక్, తొర్రూరు మున్సిపల్ మాజీ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జినుగు సురేందర్‌రెడ్డి ,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ తదితరులు వచ్చి, నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించి, దీక్షలో కూర్చున్న వామపక్ష నాయకులను, కార్యకర్తలను నిమ్మరసం ఇచ్చి నిరాహార దీక్ష విరమింప జేశారు. ఈ సందర్భ గా మాట్లాడుతూ గత పది సంవత్సరాల అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ తోరూరు ప్రాంత సమస్యలను నిర్లక్ష్యం చేసి తొర్రూరు అభివృద్ధిని కుంటుపరిచిందని చెబుతూ మామిడాల ఎస్ఎస్సి రెడ్డి ఎమ్మెల్యే తొర్రూరు పట్టణంలో వంద పడకల ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తప్పకుండా నిర్మిస్తామని ,అదేవిధంగా ఏటీవో కార్యాలయాన్ని కూడా తప్పకుండా తీసుకొని వచ్చి తొర్రూర్ లో కార్యాలయం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.అంతేకాకుండా జిల్లాకు మంజూరైన సబ్ రిజిస్టార్ కార్యాలయాన్ని ముఖ్యమంత్రి సహకారంతో తొర్రూరు రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లోనే ఏర్పాటు చేస్తామని చెప్పారు.అలాగే తొరూరు మున్సిపాలిటీ వారు తోరూరు ప్రధాన రహదారిలో ఇరువైపులా కొత్తగా నిర్మించిన డ్రైనేజీ దాదాపు నాలుగు కిలోమీటర్ల మేర ప్రస్తుతం ఉన్న డాంబర్ రోడ్డు నుంచి డ్రైనేజీ వరకు సిసి రోడ్డును ఏర్పాటు చేసి, వర్షపు నీరు పోయే విధంగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.ఇంకా భవిష్యత్తులో ఫైర్ స్టేషన్, ప్రత్యేక బాలికల పాఠశాల, తొర్రూరు చెరువును మినీ ట్యాంకుబండ్, పనులు తదితర అంశాలు కూడా కచ్చితంగా అమలు చేసి విధంగా ప్రయత్నం చేస్తామని వామపక్షా నాయకులకు హామీ ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు బొల్లం అశోకు, సిపిఐ నాయకులు ఓమ బిక్షపతి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు ముంజంపల్లి వీరన్న, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు ఉడుగుల లింగన్న, ఆలకుంట్ల సాయిలు,సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్ సిపిఎం మండల కార్యదర్శి ఎండి యాకుబ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వామపక్షా నాయకులు మాట్లాడుతూ మామిడాల యశస్విని రెడ్డి ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సాధ్యమైనంత త్వరలో ఈ పనులను పూర్తిచేయాలని ముఖ్యంగా యుద్ధ ప్రాతిపదిక మీద రహదారికి రెండువైపులా డ్రైనేజీ వరకు వర్షాకాలం ప్రారంభం కాక ముందే ఏర్పాటు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని మిగతా పనులను కూడా త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. పాల్గొన్న నాయకులు కొమ్మనబోయిన యాకయ్య, జమ్ముల శ్రీను, కిరణ్, చింతా నవీన్, ధరావత్ యాకన్న, వల్లపు సాయిలు, సంపత్ ను పాల్గొన్నారు. ఈ రిలే దీక్షలకు మద్దతుగా,, గిరిజన సంఘం నాయకులు సురేష్ బాబు, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు ముదసాని వెంకటేశ్వర్లు డివిజన్ అధ్యక్షులు ఏ వెంకన్న, కార్యదర్శి సుధాకర్ రాష్ట్ర నాయకులు అల్లాబాబు, తదితరులు పాల్గొనీ రిలే నిరాహార దీక్షలకు సంఘీభావం తెలిపారు

# రాజ్యాంగ రక్షణ అందరి బాధ్యత -మండల పార్టీ అధ్యక్షులు సతీష్



**ఇనుగుర్తి, 17 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ :** మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలంలోని లక్ష్మీపురం గ్రామం లో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జై బాపు, జై భీమ్,జై సంవిధన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అన్ని వర్గాలకు రక్షణ కల్పించి, ప్రజలలో ఐక్యత భావాన్ని పెంపొందిస్తుంది.ఇటువంటి రాజ్యాంగం ని కాపాడుకోవడం అందరి బాధ్యత అని, రాహుల్ గాంధీ చేపట్టిన బారత్ జోడో యాత్ర దేశవ్యాప్తంగా ప్రజలలో ఐక్యతకు నాంది పలికింది,అదే స్ఫూర్తితో రాష్ట్ర స్థాయిలో ప్రచారం ముమ్మరంగా కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురెల్లి సతీష్,జిల్లా నాయకులు బైరు అశోక్ గౌడ్, చిన్నాల కన్నయ్య మార్కెట్ డైరెక్టర్ కొట్టం రాము,, మాజీ ఎంపీసీ కదిరే జగన్, శ్రీనివాస్ రెడ్డి,తుమ్మనపల్లి సతీష్, రావుల మల్లేశం, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# భూ భారతి అవగాహన సదస్సులో పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**సంగెం, 17 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ):** భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కరించే దిశగా ఉండాలని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ధ్యేయం సంగెం మండలం రైతు వేదిక వద్ద భూ భారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు కోలాటాలతో, డప్పు చప్పులతో భూభారతి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించే దిశగా భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని, ఏప్రిల్ 14 తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టం, భూ భారతి పోర్టల్ ను శిల్పకళా వేదికలో ముఖ్యమంత్రి ప్రజలకు అంకితం చేశారని అన్నారు. ధరణి కన్నా ముందు ఉన్న స్టేటస్ భూ భారతిలో ఉండబోతుందన్నారు. జూన్ రెండవ తేదీ లేదా జూలై నాటికి సంపూర్ణ భూ సమస్య పరిష్కారం జరుగుతుందన్నారు.ప్రజా పోరాటాలను నుండి పుట్టుకొచ్చిన రెవెన్యూ చట్టాలు, ప్రజల సమస్యలు శాశ్వతంగా పరిష్కరించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. తొలివిడతలో భూ భారతి చట్టాన్ని నాలుగుమండలాల్లో చేపట్టామన్నారు. భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి పరకాల నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. చట్టాన్ని అమలు చేసే ముందు గత ప్రభుత్వం నిబంధనలు తెలపకుండా చట్టాలు అమలు చేశారన్నారు.దీనివల్ల చాలా కుటుంబాలు ఇబ్బందులకు గురైనాయి అని, పాత పహానిలు కాస్తు కాలం తీసివేసి పట్టాదారుడు రైతుల మధ్య గొడవలు, కేసులకు దారి తీసింది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# BRS రజతోత్సవం వాల్ రైటింగ్ చేసిన తాజా మాజీ MLC శేరి సుభాష్ రెడ్డి



శంకరంపేట్17ఏప్రిల్ (క్రాంతిన్యూస్): వరంగల్ లో నిర్వహించే రజతోత్సవ సభకు భారీగా తరలి రావాలని తాజా మాజీ ఎంఎల్సి శేరి సుభాష్ రెడ్డి తెలిపారు. సాధ్యం కానీ అడ్డగోలు హామీలతో ప్రజలను నమ్మించి మోసం చేసింది అని తెలిపారు. దేశంలో ఇంత త్వరగా ప్రజా వ్యతిరేఖత వచ్చిన ఏకైక ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం, ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చే వరకు ప్రజల పక్షాన ప్రశ్నిస్తూనే ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో BRS పార్టి శంకరంపేట మండల అధ్యక్షులు పట్లోరి రాజు, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మెదక్ టౌన్ అధ్యక్షులు ఆంజనేయులు, కృష్ణారెడ్డి, శంకరంపేట్ టౌన్ ప్రెసిడెంట్ ఏమా చంద్రం, ఆకుల శ్రీను భూమా గౌడ్, బైండ్ల రాజ్ కుమార్, ఇమ్మడి నరేష్, కాసాపురం కిరణ్, దడువాయి సురేష్, చిప్ప కృష్ణా, బాలమళ్లు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి-జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ, 17 ఏప్రిల్ (క్రాంతిన్యూస్): జనగామలో ఉన్న బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. గురువారం,పట్టణంలో గల బతుకమ్మ కుంటను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి,ఆకస్మిక తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.రూ. కోటి 50 లక్షలతో బతుకమ్మ కుంట అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయన్నారు.ఈ మేరకు బతుకమ్మ కుంట సుందరీకరణ నేపథ్యంలో గ్రిల్స్, కాలిబాట,గజిబోలు,లైటింగ్, వ్యాయామ పరికరాలు,చిన్నారుల ఆటస్థలం,ఆడుకునేందుకు పరికరాలు,చిన్న పార్కు ఏర్పాటుకు ప్రారంభించిన పనులను వేగవంతం చేసి,నెలరోజుల్లోగా పూర్తిచేయాలని ఆదేశించారు. అలాగే కుంట పూడికతీత పనులను కూడా త్వరగా పూర్తిచేయాలని సూచించారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు,నీటి పారుదల శాఖ ఈఈ మంగీలాల్,ఇతర సంబంధిత అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్ఎన్ఎల్ సలహా సంఘం
## సమావేశానికి హాజరైన: ఎంపీ రవిచంద్ర






వరంగల్, 17 ఏప్రిల్ (క్రాంతిన్యూస్): బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్. బీఎస్ఎన్ఎల్ నల్లగొండ బిజినెస్ ఏరియా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంపీ రవిచంద్ర నల్లగొండ పానగల్ రోడ్డులో ఉన్న బీఎస్ఎన్ఎల్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో టెలికాం సలహాసంఘం సమావేశానికి హాజరై సంస్థ పురోభివృద్ధికి పలుసూచనలు చేశారు, సలహాలిచ్చారు. ఈసందర్భంగాఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, బీఎస్ఎన్ఎల్ వినియోగదారులకు విశేష సేవలందిస్తున్నదన్నారు. ఈరంగంలో ఎప్పటికప్పుడు చోటుచేసుకుంటున్న మార్పులను నిశితంగా గమనిస్తూ, పరిశోధనలకు ప్రాధాన్యతనిస్తూ పోటీ ప్రపంచాన్ని తట్టుకుని ముమ్ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మారుమూల ఏజెన్సీ,కొండ ప్రాంతాలవారికి కూడా సేవలను విస్తరించాల్సి ఉందని,మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనివ్వాలని ఎంపీ రవిచంద్ర సూచించారు. వినియోగదారులకు సత్వరమే ఎటువంటి అంతరాయంలేని మెరుగైన సేవలందించేందుకు అధికారులు, ఉద్యోగులు, క్షేత్ర స్థాయి సిబ్బంది మరింతకృషి చేయాలని సలహానిచ్చారు. ఈసమావేశానికి హాజరయ్యేందుకు విచ్చేసిన రవిచంద్రకు బీఎస్ఎన్ఎల్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ పాశ్యం వెంకటేశ్వర్లు, డిప్యూటీ జనరల్ మేనేజర్ గురువయ్య, అధికారులు రవి ప్రసాద్, మురళీకుమార్ తదితరులు పుష్పగుచ్ఛమిచ్చి హృదయపూర్వక స్వాగతం పలికారు. ఈసమావేశం కార్యక్రమంలో అధికారులు ఎంపీ వద్దిరాజుకు మొక్కను అందజేసి శాలువాతో సత్కరించారు, జ్ఞాపికను బహుకరించారు.



# బెతెస్థ బాప్టిస్ట్ చర్చి 29వ వార్షికోత్సవ పండగను ఘనంగా నిర్వహించారు



**వరంగల్, 17 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ):** వరంగల్ జిల్లా కాశీబుగ్గ ఎల్బీనగర్ లోతుకుంటలో చర్చి వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు."చర్చి వార్షికోత్సవం రోజు అనేది చర్చియొక్క జీవితంలో ఒక ముఖ్యమైన రోజు".చర్చి సంఘానికి,దేవునికి కృతజ్ఞతలుచెప్పడానికి, భవిష్యత్తుకు ప్రణాళిక చేయడానికి క్రైస్తవ్యంయొక్క ప్రాముఖ్యతను గుర్తు చేసుకోవడానికి ఇదిఒక ప్రత్యేకమైన రోజు. లోతుకుంటలో బెతెస్థ బాప్టిస్ట చర్చి 29 సంవత్సరాల వార్షికోత్సవం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు,చర్చి కమిటీ సభ్యులు మరియు స్థానిక సంఘకాపరి చిన్న పెల్లి రాజు అపర్ణ ఆధ్వర్యంలో చర్చిలో ఆరాధన ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గౌరవ అధ్యక్షులు తూడి రవీందర్ అధ్యక్షత వహించగా సాధారణంగా సంఘంలోని సభ్యులందరూ పాల్గొని కార్యక్రమాలు,ప్రసంగాలు కార్యకలాపాలతో,జరుపుకున్నారు వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా 21వ డివిజన్ కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు మహమ్మద్ అమీర్ చోటు విచ్చేశారు. అతిథులుగా వై.యోబు, బి.దేవేందర్ పాల్, జె, జె,థామస్, ప్రభాకర్ ఉన్నారు మరియు మట్టెవాడ స్టాండింగ్ కమిటీ బెతెస్థ బాప్టిస్ట్ చర్చి వార్షికోత్సవ సందర్భంగా ముఖ్య ప్రసంగీకులు రెవరెండ్ బి.వినయ్ కుమార్ సంఘంలో దేవుని వాక్యాన్ని ప్రసంగించారు. అతిథులుగా వచ్చిన వారిని స్టాండింగ్ కమిటీ సమక్షంలో అమీర్ చోటు ను మరియు రెవరెండ్స్, పాస్టర్లలకు పూలబోకెలు అందించి శాలువాతో సన్మానించారు. చర్చి 29వ వార్షికోత్సవంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు,ఈ సంఘంలో గుడ్ ఫ్రైడే ఈస్టర్ పండుగల ముందు 40 రోజుల ఉపవాస ప్రార్థనలు చేశారు.ఈకార్యక్రమంలో సంఘకమిటీ అధ్యక్షులు జూపాక అనిల్, ఉపాధ్యక్షులు కొమ్ముల ప్రదీప్, సెక్రెటరీ కన్నబోయిన విజయ్ కుమార్, జాయింట్ సెక్రెటరీ డి, సదానందం, ట్రెజరర్ జంగిలి ప్రవీణ్, జాయింట్ ట్రెజరర్ ఇ, అనిల్, ఈసీ మెంబర్స్ ఐ చంద్రమౌళి,ఇ,ఇస్సాక్, ఎస్ బోయజు, డి రమేష్, ఏ భాస్కర్, సంఘ పెద్దలు పాత కమిటీ మెంబర్స్,స్త్రీల సమాజం యవ్వన సమాజం, సండే స్కూల్, సంఘ విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు

# రక్తదానం ఎవరెవరు చేయకూడదు?
## ఎన్ని నెలలకు ఒకసారి చేయవచ్చు?

హెల్త్ న్యూస్,17 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ):రక్తదానం చేయడం అనేది ఒక గొప్ప మానవతావాద దృక్పథం. ఇది మరొకరి ప్రాణాలను కాపాడటానికి సహాయపడే ఒక అద్భుతమైన అవకాశం. ప్రతి రెండు సెకన్లకు ఒకరికి రక్తం అవసరం అవుతుంది. మీ రక్తదానం ఆ అవసరాన్ని తీర్చడంలో సహాయపడుతుంది. రక్తదానం చేయడం వల్ల రక్తదాతకు, రక్తం స్వీకరించే చేయడానికి కొంత సమయం పడుతుంది. రక్తంలోని వివిధ భాగాల పునరుత్పత్తి సమయం వేర్వేరుగా ఉంటుంది. ప్లాస్మా 24-48 గంటల్లో, ప్లేట్‌లెట్స్ కొన్ని రోజుల్లో, ఎర్ర రక్త కణాలు 56 రోజుల్లో తిరిగి ఉత్పత్తి అవుతాయి. అందుకే 3 నెలల విరామం సురక్షితమైనది, ఆరోగ్యకరమైనదిగా పరిగణించబడుతుంది. అయితే, మీ ఆరోగ్య పరిస్థితి



వ్యక్తికి అనేక ప్రయోజనాలు ఉన్నాయి. అయితే ఎన్ని నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చు?. ఎవరెవరు దూరంగా ఉండాలి అనేది తెలుసుకోవడం చాలా ముఖ్యం.

రక్తదానం వల్ల కలిగే ప్రయోజనాలు:
రక్తదానం చేయడం వలన దాత , గ్రహీత ఇద్దరికీ అనేక ప్రయోజనాలు ఉన్నాయి. రక్తదానం యొక్క అతి ముఖ్యమైన ప్రయోజనం ఏమిటంటే, ఇది ప్రాణాలను రక్షించడంలో సహాయపడుతుంది. ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, ప్రసవం లేదా రక్తహీనత వంటి వివిధ కారణాల వల్ల రక్తం కోల్పోయిన వారికి రక్తం అవసరం అవుతుంది. మీ రక్తదానం వారికి ప్రాణాపాయ స్థితి నుండి బయటపడటానికి సహాయపడుతుంది.
దాత ఆరోగ్యానికి మేలు చేస్తుంది:
రక్తదానం చేయడం వల్ల దాత ఆరోగ్యానికి కూడా కొన్ని ప్రయోజనాలు ఉన్నాయి. రక్తదానం చేసినప్పుడు, మీ శరీరం కొత్త రక్త కణాలను ఉత్పత్తి చేస్తుంది. ఇది మీ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది . గుండె జబ్బులు , క్యాన్సర్ వంటి కొన్ని వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అంతేకాకుండా, రక్తదానం చేసే ముందు, మీ రక్తపోటు, పల్స్, హిమోగ్లోబిన్ స్థాయిలను వైద్యులు పరీక్షిస్తారు. ఇది మీ ఆరోగ్య స్థితి గురించి మీకు తెలియజేస్తుంది . అవసరమైతే త్వరగా చికిత్స పొందడానికి సహాయపడుతుంది.
సామాజిక బాధ్యత:
రక్తదానం చేయడం అనేది ఒక ముఖ్యమైన సామాజిక బాధ్యత. సమాజంలో ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు వస్తే, రక్త కొరతను నివారించవచ్చు. అవసరమైన వారికి సకాలంలో రక్తం అందించవచ్చు. రక్తదానం చేయడం వల్ల దాతకు మానసిక సంతృప్తి కలుగుతుంది. మరొకరికి సహాయం చేయడం , వారి ప్రాణాలను కాపాడటంలో భాగం కావడం వల్ల కలిగే ఆనందం చాలా గొప్పది.

ఎన్ని నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చు?
రక్తదానం చేయాలనే ఆసక్తి ఉన్నవారికి తలెత్తే ముఖ్యమైన ప్రశ్నలలో ఇది ఒకటి. సాధారణంగా, ఆరోగ్యవంతులైన వ్యక్తులు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చు. ఎందుకంటే, మీ శరీరం రక్త కణాలను తిరిగి ఉత్పత్తి చేయడానికి , రక్తదానం చేసిన తర్వాత కోల్పోయిన ద్రవాలను భర్తీ , వైద్యుల సలహా మేరకు ఈ సమయం మారవచ్చు. రక్తదానం చేయడానికి ముందు వైద్యుడిని సంప్రదించడం ఉత్తమం.

ఎలాంటి వారు రక్తదానం చేయకూడదు?
రక్తదానం చేయడం చాలా మందికి సురక్షితమైనప్పటికీ, కొంతమంది వ్యక్తులు రక్తదానం చేయడానికి అర్హులు కాదు. 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు, 50 కిలోల కంటే తక్కువ బరువు ఉన్నవారు రక్తదానం చేయకూడదు. జ్వరం, జలుబు, దగ్గు లేదా ఏదైనా ఇతర ఇన్ఫెక్షన్ ఉన్నవారు పూర్తిగా కోలుకునే వరకు రక్తదానం చేయకూడదు. హెచ్ఐవి, హెపటైటిస్ బి, హెపటైటిస్ సి, సిఫిలిస్ మరియు క్యాన్సర్ వంటి కొన్ని వ్యాధులు ఉన్నవారు రక్తదానం చేయకూడదు.
గర్భిణీ, పాలిచ్చే తల్లులు రక్తదానం చేయకూడదు. టాటూలు లేదా పియర్సింగ్ చేయించుకున్నవారు కనీసం 6 నెలల వరకు రక్తదానం చేయకూడదు. రక్తహీనత ఉన్నవారు రక్తదానం చేయకూడదు. రక్తదానం చేయడానికి ముందు హిమోగ్లోబిన్ స్థాయిని పరీక్షించుకోవడం ముఖ్యం. తీవ్రమైన గుండె సమస్యలు ఉన్నవారు రక్తదానం చేయకూడదు. కొన్ని రకాల మందులు వాడుతున్నవారు రక్తదానం చేయడానికి అర్హులు కాదు. మీరు తీసుకుంటున్న మందుల గురించి వైద్యుడికి చెప్పడం ముఖ్యం.
రక్తదానం చేసే ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు:
రక్తదానం చేయడానికి ముందు కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యం. రక్తదానం చేయడానికి ముందు బాగా నీరు త్రాగాలి. ఆరోగ్యకరమైన భోజనం చేయాలి. తగినంత విశ్రాంతి తీసుకోవాలి. అంతే కాకుండా మీరు తీసుకుంటున్న మందుల గురించి వైద్యుడికి చెప్పాలి.
రక్తదానం చేయడం అనేది ఒక గొప్ప విలువైన పని. ఇది మరొకరి ప్రాణాలను కాపాడటానికి , సమాజానికి సహాయం చేయడానికి ఒక అద్భుతమైన అవకాశం. మీరు రక్తదానం చేయడానికి అర్హులైతే, తప్పకుండా రక్తదానం చేయండి. మీ రక్తదానం ఎవరికో ఒకరికి ప్రాణదానం చేయగలదు! రక్తదానం చేయడానికి ముందు మీ దగ్గర్లోని రక్తదాన కేంద్రాన్ని సందర్శించి, మరింత సమాచారం తెలుసుకోవడం మంచిది. మీ ఆరోగ్యం ,ఇతరుల ఆరోగ్యం గురించి శ్రద్ధ వహించండి. రక్తదానంతో జీవితంలో వెలుగునింపండి.

# మీ పిల్లల్లో ఇమ్యూనిటీ పవర్‌ను పెంచాలంటే
## ఈ ఆహారాలను రోజూ తినిపించండి..!

హెల్త్ న్యూస్,17 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): సీజన్లు మారినప్పుడల్లా సహజంగానే చాలా మందికి దగ్గు, జలుబు వంటి సమస్యలు వస్తుంటాయి. చిన్నారులకు అయితే తరచూ ఈ సమస్యలు వస్తాయి. ఎల్లప్పుడూ వారు జలుబుతో ఇబ్బంది పడుతుంటారు. అయితే వారు తీసుకునే ఆహారంలో మార్పులు చేస్తే దాంతో వారి రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దాని వల్ల వారికి దగ్గు, జలుబు వంటి అనారోగ్య సమస్యలు రాకుండా అడ్డుకట్ట వేయవచ్చు. చిన్నారుల్లో రోగ నిరోధక శక్తిని పెంచితే వారికి ఎలాంటి రోగాలు రాకుండా చూడవచచు. అందుకు గాను పలు ఆహారాలను తరచూ ఇవ్వాల్సి ఉంటుంది. వాటితో ఇమ్యూనిటీ పెరగడమే కాదు, వారి శరీరానికి కావల్సిన పోషకాలు, శక్తి కూడా లభిస్తాయి. ఇక చిన్నారుల్లో ఇమ్యూనిటీ పవర్‌ను పెంచే ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.



సిట్రస్ పండ్లు..
సిట్రస్ జాతికి చెందిన పండ్లను ఇస్తుంటే చిన్నారుల్లో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. నారింజ, నిమ్మ, గ్రేప్ ఫ్రూట్ వంటి పండ్లను వారికి ఇస్తుండాలి. వీటిల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. అలాగే స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప్ బెర్రీలను కూడా ఇవ్వవచ్చు. వీటిల్లో విటమిన్ సి తోపాటు యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి పిల్లల్లో ఇమ్యూనిటీని పెంచుతాయి. ఆకుపచ్చని కూరగాయలు లేదా ఆకుకూరలను కూడా పిల్లలకు పెడుతుండాలి. పాలకూర, బ్రోకలీ వంటి కూరగాయల్లో విటమిన్లు ఎ, సి, ఇ, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. చిలగడదుంపలలో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. ఈ ఆహారాలను పిల్లలకు తినిపిస్తే వారిలో రోగ నిరోధక శక్తి పెరిగి వ్యాధులకు అడ్డుకట్ట వేయవచ్చు.

కోడిగుడ్లు..
కోడిగుడ్లలో ప్రోటీన్లతోపాటు విటమిన్ ఎ, బి12 సెలీనియం అధికంగా ఉంటాయి. జింక్ కూడా పుష్కలంగానే ఉంటుంది. కోడిగుడ్లను రోజుకు ఒకటి చొప్పున పిల్లలకు ఇస్తుండాలి. ఇవి వారిలో రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. చికెన్, చేపల్లోనూ ప్రోటీన్లు, జింక్ ఎక్కువగానే ఉంటాయి. ఇవి కూడా ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుతాయి. తరచూ వీటిని పిల్లలకు ఆహారంలో పెడుతుండాలి. బాదంపప్పు, వాల్ నట్స్ వంటి నట్స్‌తోపాటు చియా సీడ్స్, పొద్దు తిరుగుడు విత్తనాలు వంటి విత్తనాలను కూడా పిల్లలకు పెట్టాలి. వీటిల్లో విటమిన్ ఇ, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. ఇవి చిన్నారుల ఇమ్యూనిటీ పవర్ ను పెంచుతాయి. రోగాలు రాకుండా చూస్తాయి.
పెరుగు..
పెరుగు మంచి ప్రొ బయోటిక్ ఆహారం. దీన్ని పిల్లలకు రోజూ పెట్టాలి. కొందరు పిల్లలు పెరుగు తినేందుకు ఇష్టపడరు. అలాంటప్పుడు నేరుగా దాన్ని పెట్టకుండా అందులో కాస్త చక్కెర లేదా పండ్ల ముక్కలు కలిపి ఇవ్వాలి. దీంతో వారు పెరుగును ఇష్టంగా తింటారు. పెరుగు జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియాను పెంచుతుంది. ఇది పిల్లల్లో జీర్ణ సమస్యలు రాకుండా చూస్తుంది. వెల్లుల్లి, అల్లం వంటి ఆహారాలను కూడా పిల్లలకు ఇస్తుండాలి. వీటిల్లో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. వీటిల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్ గుణాలు చిన్నారుల్లో రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. ఇలా పలు రకాల ఆహారాలను పిల్లలకు పెట్టడం వల్ల వారిలో ఇమ్యూనిటీ పవర్‌ను పెంచవచ్చు. వారిలో వ్యాధులు రాకుండా చూడవచ్చు. ఆరోగ్యంగా ఉంటారు.

# పచ్చి ఉల్లిపాయలు తింటే ఏమవుతుంది?

హెల్త్ న్యూస్,17 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): పెద్దఉల్లిపాయలో శరీరానికి మేలు చేసే పోషకాలు వున్నాయి. ఉల్లిపాయ రసం స్వతహాగా ఔషధంగా పనిచేస్తుంది. ఉల్లిపాయలు తింటుంటే కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాము.
ఉల్లిపాయలు పేగు ఆరోగ్యానికి మంచివి ఎందుకంటే వాటిలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది.



అధిక సల్ఫర్ కంటెంట్ కారణంగా క్యాన్సర్‌ను నివారిస్తుంది
ఉల్లిపాయ శరీరం నుండి అనవసరమైన వ్యర్థాలను తొలగిస్తుంది.
యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటుంది, చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. జుట్టు రాలడం లేదా బలహీనంగా ఉంటే, ఉల్లిపాయ రసాన్ని ఉపయోగిస్తే ఫలితం వుంటుంది.ఉల్లిపాయలను మగవారు తింటుంటే అది వారి సంతానోత్పత్తిని పెంచుతుంది.ఉల్లిపాయలు తింటుంటే కంటి చూపును పెంచడంలో సహాయపడుతుంది.ఉల్లిపాయలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి, అందుకే వీటిని తినేవారిలో వృద్ధాప్య ఛాయలు త్వరగా కనబడవు.ఉల్లిపాయలలో ఉండే ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్ జ్ఞాపకశక్తిని పెంచడంలో సహాయపడుతుంది.

# బీసీసీఐ షాకింగ్ నిర్ణయం..!

## అభిషేక్ నాయర్, దిలీప్‌పై వేటు..?

స్పోర్ట్స్ న్యూస్,17 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): భారత క్రికెట్ నియంత్రణ మండలి షాకింగ్ నిర్ణయం తీసుకున్నది. అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్, ఫీల్డింగ్ కోచ్ దిలీప్‌ను తప్పించింది. ఆస్ట్రేలియా వేదికగా జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా ఘోర పరాజయం పాలైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇద్దరిని తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు జాతీయ మీడియా పేర్కొంది. ఆస్ట్రేలియాలో జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారత్ 1–3 తేడాతో ఘోర పరాజయం పాలైన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే బ్యాటింగ్ కోచ్‌గా వ్యవహరించిన అభిషేక్ నాయర్‌కు ఉద్వాసన పలకాలని బోర్డు నిర్ణయించినట్లు జాతీయ మీడియా నివేదిక పేర్కొన్నారు. అయితే, ఈ వ్యవహారంపై ఇప్పటి వరకు బీసీసీఐ అధికారికంగా స్పందించలేదు. ఎనిమిది నెలల కిందట గౌతమ్ గంభీర్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు స్వీకరించిన సమయంలో అభిషేక్ నాయర్‌ను అసిస్టెంట్ కోచ్‌గా బీసీసీఐ నియమించింది. తాజాగా నాయర్‌ను అసిస్టెంట్ కోచ్ బాధ్యతల నుంచి తప్పించింది. ఫీల్డింగ్ కోచ్ టీ దిలీప్‌తో పాటు స్ట్రెంత్ అండ్ కండిషనింగ్ కోచ్ సోహమ్ దేశాయ్‌లను సైతం తొలగించినట్లు తెలుస్తున్నది.



రాహుల్ తర్వాత..

2024 టీ20 ప్రపంచకప్ తర్వాత రాహుల్ ద్రవిడ్ పదవీకాలం ముగిసిన తర్వాత బీసీసీఐ గంభీర్‌ను హెడ్‌కోచ్‌గా నయమించింది. కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టుకు గంభీర్ మెంటార్‌గా వ్యవహరించిన విషయం తెలిసిందే. ఆ జట్టులో పని చేసిన అభిషేక్ నాయర్, ర్యాన్ టెన్ డోస్చాట్‌ను గంభీర్ సపోర్టింగ్ స్టాఫ్‌గా తీసుకున్నాడు. మోర్నే మోర్కెల్ లక్నో సూపర్ జెయింట్స్‌లో గంభీర్‌తో కలిసి పనిచేశాడు. ద్రవిడ్ పదవీకాలం నుంచి దిలీప్ ఫీల్డింగ్ కోచ్‌గా పని చేశాడు. అయితే, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్ సిరీస్‌లో ఘోర పరాజయం తర్వాత అభిషేక్ పనితీరుపై ప్రశ్నలు తలెత్తాయి. ఈ క్రమంలో బీసీసీఐ టీమిండియా ఏ కోచ్ సితాన్షు కొటక్‌ను బ్యాటింగ్ కోచ్‌గా నియమించింది. ఆ తర్వాత టీమిండియా చాంపియన్స్ ట్రోఫీని గెలిచింది. ఆ సమయంలోనూ అభిషేక్, ర్యాన్ టెన్, మోర్కెల్, దిలీప్ కూడా జట్టు సిబ్బందిగా కొనసాగారు. తాజాగా అభిషేక్, దిలీప్, సోహంను తొలగించగా.. మిగతా వారు కొనసాగనున్నారు. ప్రస్తుతానికి, టి దిలీప్ స్థానంలో అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డోస్చేట్ తాత్కాలికంగా ఫీల్డింగ్ కోచ్ బాధ్యతలను నిర్వర్తించనున్నాడు. నాయర్, దిలీప్ స్థానంలో ఎవరిని నియమిస్తారన్నది తెలియరాలేదు.

బీసీసీఐపై ఒత్తిడి

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఓటమి తర్వత టెస్టుల్లో భారత జట్టు ప్రదర్శన విషయంలో బీసీసీఐపై ఒత్తిడి ఉన్నది. బోర్డర్ గవాస్కర్ సిరీస్‌లో ఓటమి, స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో 3–0తో ఓటమి చెందింది. ఈ క్రమంలో బీసీసీఐ భారత జట్టు ప్రదర్శనను ఎలా మెరుగుపరచాలనే కసరత్తు మొదలు పెట్టింది. మరో వైపు రెండు, సిరీస్‌లలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ సరైన ఆటతీరు కనబరచకపోవడంతో విమర్శలకు గురయ్యారు. ఆస్ట్రేలియా పర్యటనలో రోహిత్ మూడు మ్యాచ్‌ల్లోని ఐదు ఇన్నింగ్స్‌లలో 6.20 సగటుతో 31 పరుగులు మాత్రమే చేయగలిగాడు. కోహ్లీ ఐదు మ్యాచ్‌ల్లో తొమ్మిది ఇన్నింగ్స్‌ల్లో 23.75 సగటుతో 190 పరుగులు చేశాడు. న్యూజిలాండ్ సిరీస్‌లోనూ ఇద్దరు ఆకట్టుకోలేకపోయారు. ఈ క్రమంలో టెస్టుల్లో టీమిండియా జట్టును బలోపేతం చేయాలని బీసీసీఐ నిర్ణయించింది.

త్వరలో ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్

ఐపీఎల్ ముగిసిన తర్వాత టీమిండియా ఇంగ్లాండ్‌లో పర్యటించనున్నది. ఐదు టెస్టుల సిరీస్ ఆడనున్నది. జూన్ 50 నుంచి సిరీస్ ప్రారంభమవుతుంది. మొదటి టెస్ట్ జూన్ 20 నుంచి లీడ్స్‌లో, రెండవ టెస్ట్ జూలై 2 నుంచి బర్మింగ్‌హామ్‌లో, మూడవ టెస్ట్ జూలై 10 నుంచి లండన్‌లో, నాల్గవ టెస్ట్ జూలై 23 నుంచి మాంచెస్టర్‌లో, ఐదవ టెస్ట్ జూలై 31 నుంచి కెన్నింగ్టన్ ఓవల్‌లో జరుగుతాయి. జూన్ 20 నుంచి ఇంగ్లాండ్‌తో సిరీస్‌కు ముందు కొత్త సహాయక సిబ్బందిని నియమించే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది.

# ‘సైజు’ ముఖ్యం గురూ.. బ్యాట్లను తనిఖీ చేస్తున్న అంపైర్లు!



స్పోర్ట్స్ న్యూస్,17 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): ఐపీఎల్–18లో గత నాలుగైదు మ్యాచ్‌ల నుంచి ఎవరైనా బ్యాటర్ క్రీజులోకి రాగానే అంపైర్లు వారి బ్యాట్లను తనిఖీ చేస్తున్న దృశ్యాలపై సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా చర్చ నడుస్తున్నది. మంగళవారం పంజాబ్, కోల్‌కతా మ్యాచ్ సందర్భంగా కేకేఆర్ బ్యాటర్లు సునీల్ నరైన్, అన్రిచ్ నోకియా బ్యాట్ల సైజ్ తేడా రావడంతో అంపైర్లు వాటిని మార్చాలని ఆదేశించారు. దీంతో ఈ ఇద్దరూ వేరే బ్యాట్లతో ఆడాల్సి వచ్చింది. ఐపీఎల్ చరిత్రలో ఇలా జరగడం ఇదే ప్రథమం.

అయితే ఈ లీగ్‌లో ఇలాంటి దృశ్యాలు కొత్త అయినప్పటికీ నియమ నిబంధనలు మాత్రం పాతవే. గతంలో బ్యాటర్లు క్రీజులోకి తీసుకొచ్చే బ్యాట్లను డ్రెస్సింగ్ రూముల్లోనే కొలిచేవారు. కానీ ఇప్పుడు ఆన్‌ఫీల్డ్ అంపైర్ గానీ, బౌండరీ లైన్ వద్ద ఉండే మ్యాచ్ సిబ్బంది గానీ బ్యాట్లను పరిశీలిస్తున్నారు. బీసీసీఐ నిబంధనల ప్రకారం బ్యాట్ వెడల్పు 10.79 సెంటీమీటర్లకు మించకూడదు. బ్యాట్ మందం 6.7 సెం.మీ, పొడవు 96.4 సెం.మీ, బ్యాట్ అంచు వెడెల్పు 4 సెం.మీ దాటకూడదు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్నందునే అంపైర్లు నరైన్, నోకియా బ్యాట్లను మార్చారు.

# సూర్య, శ్రేయస్, పృథ్వీ షా.. అందరూ

## ఆడాల్సిందే!.. అదనంగా రూ. 15 లక్షలు!



స్పోర్ట్స్ న్యూస్,17 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ):ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఆవిర్భావం తర్వాత దేశంలో ఎన్నో స్థానిక టీ20 లీగ్‌లు పుట్టుకొచ్చాయి. తమిళనాడు ప్రీమియర్ లీగ్ , ఉత్తరప్రదేశ్ టీ20 లీగ్, ఆంధ్ర ప్రీమియర్ లీగ్ , కర్ణాటక ప్రీమియర్ లీగ్, పంజాబ్ ప్రీమియర్ లీగ్, వెస్ట్ బెంగాల్, మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్ ప్రీమియర్ లీగ్, ఢిల్లీ ప్రీమియర్ లీగ్ ఇందులో భాగం.

ఇక ముంబై క్రికెట్ అసోసియేషన్ కూడా గత రెండు సీజన్లుగా టీ20 ముంబై లీగ్‌ను నిర్వహిస్తోంది. ఈ క్రమంలో మే 26– జూన్ 5 వరకు మూడో ఎడిషన్ నిర్వహించేందుకు షెడ్యూల్ ఖరారు చేసింది. అయితే, ఈ సీజన్‌ను మరింత ప్రత్యేకంగా నిలిపేందుకు ఎంసీఏ మాస్టర్ ప్లాన్ వేసింది. దేశవాళీ క్రికెట్‌లో ముంబైకి టీమిండియా స్టార్లందరినీ రంగంలోకి దింపాలని నిర్ణయించుకుంది.

సూర్య, శ్రేయస్, పృథ్వీ షా.. అందరూ ఆడాల్సిందే!

టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ సహా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్, అజింక్య రహానే, శివం దూబే, పృథ్వీ షా, శార్దూల్ ఠాకూర్ తదితరులకు టీ20 ముంబై లీగ్‌లో తప్పనిసరిగా పాల్గొనాల్సిందిగా ఎంసీఏ ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.

కాగా ఐపీఎల్–2025 ముగిసిన తర్వాత టీమిండియా టెస్టు సిరీస్ ఆడేందుకు ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనున్న విషయం తెలిసిందే. అయితే, ఈ టూర్‌కి ఎంపిక కాని ముంబై సభ్యులంతా స్థానిక టీ20 లీగ్‌లో పాల్గొనాలని ఎంసీఏ వారికి స్పష్టం చేసినట్లు సమాచారం.

అదనంగా రూ. 15 లక్షలు

ఈ విషయం గురించి ఎంసీఏ అధికారి ఒకరు ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌తో మాట్లాడుతూ ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఈ మేరకు.. “ముంబైకి ఆడే టీమిండియా ఆటగాళ్లందరూ ముంబై టీ20 లీగ్‌లో ఆడాల్సిందిగా ఆదేశాలు ఇచ్చాం. ఐపీఎల్ ముగిసిన వెంటనే ఈ లీగ్ మొదలవుతుంది. కాబట్టి.. టీమిండియా తరఫున విధుల్లో లేని వారు తప్పకుండా ఇందులో పాల్గొనాలి.

ఒకవేళ గాయాల బెడదతో బాధపడుతూ ఉంటే వారికి మాత్రం మినహాయింపు ఉంటుంది. ఈ లీగ్‌లో పాల్గొనే భారత జట్టు ఆటగాళ్లకు వేలం ఫీజుకు అదనంగా రూ. 15 లక్షలు ఇవ్వాలని ఎంసీఏ నిర్ణయించింది. త్వరలోనే ఆటగాళ్ల కనీస ధరను నిర్ణయిస్తాం.

ఈ సీజన్‌లో ముంబై టీ20 లీగ్‌కు అనూహ్య స్పందన వస్తోంది. 2800కి పైగా ప్లేయర్లు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ముంబైకర్లకు క్రికెట్ అంటే ఎంత మక్కువో దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చు.

టీమిండియాకు భవిష్యత్ తారలను అందించేందుకు మేము చేసే ప్రయత్నం తప్పక ఫలిస్తుంది” అని సదరు ఎంసీఏ అధికారి పేర్కొన్నారు. కాగా.. వీలైతే రోహిత్ శర్మను కూడా రంగంలోకి దింపి ఈ లీగ్‌కు మరింత ప్రాచుర్యం కల్పించాలనే యోచనలో ఎంసీఏ ఉన్నట్లు తెలుస్తోంది.

# ‘అతడు మా జట్టుకు ఫినిషర్.. అందుకే నేను బ్యాటింగ్‌కు రాలేదు”



స్పోర్ట్స్ న్యూస్,17 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ):ఐపీఎల్–2025లో ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్తాన్ రాయల్స్ అనుహ్య ఓటమి చవిచూసింది. సూపర్ ఓవర్ థ్రిల్లర్‌లో ఢిల్లీపై రాజస్తాన్ పై చేయి సాధించలేకపోయింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 188 పరుగులు చేసింది. అనంతరం రాజస్తాన్ కూడా సరిగ్గా 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 188 పరుగులు చేసింది.దీంతో మ్యాచ్ ఫలితాన్ని తేల్చుదానికి సూపర్ ఓవర్‌ను నిర్వహించారు. సూపర్ ఓవర్‌లో రాజస్తాన్ రాయల్స్ తొలుత రియాన్ పరాగ్, షిమ్రాన్ హెట్‌మైర్‌లను బ్యాటింగ్ పంపింది. పరాగ్ ఔటైన తర్వాత జైశ్వాల్ బ్యాటింగ్‌కు వచ్చాడు. రాజస్తాన్ సూపర్ ఓవర్‌లో రెండు వికెట్లు కోల్పోయి 11 పరుగులు మాత్రమే చేసింది. ఆ రెండు వికెట్లు కూడా రనౌట్ల రూపంలో వచ్చినివే కావడం గమానార్హం. అయితే 51 పరుగులతో క్విక్ ఇన్నింగ్స్ ఆడిన నితీష్ రాణాను సూపర్ ఓవర్‌లో రాజస్తాన్ మెనెజ్‌మెట్ బ్యాటింగ్‌కు పంపించకపోవడం అందరిని ఆశ్చర్యపరిచింది. హెట్‌మైర్ స్టార్క్ బౌలింగ్‌ను ఎదుర్కొవడానికి ఇబ్బంది పడుతున్నప్పుడు మళ్లీ అతడినే ఎందుకు బ్యాటింగ్‌కు పంపించారని రాజస్తాన్ మెనెజ్‌మెంట్‌పై ప్రశ్నల వర్షం కురుస్తోంది. తాజాగా సూపర్ ఓవర్‌లో తను బ్యాటింగ్‌కు రాకపోవడంపై నితీష్ స్పందించాడు.“హెట్‌మైర్, పరాగ్‌లను బ్యాటింగ్ పంపించాలన్నది ఎవరో ఒక్కరు తీసుకున్న నిర్ణయం కాదు. జట్టు మెనెజ్‌మెంట్ తీసుకున్న నిర్ణయం అది. కోచ్‌లతో పాటు కెప్టెన్, ఇద్దరు సీనియర్ ఆటగాళ్లు అందరూ ఆలోచించే వారిని బ్యాటింగ్‌కు పంపించారు. అదే షిమ్రాన్ హెట్మైర్ రెండు సిక్సర్లు కొట్టి ఉంటే, మీరు ఈ ప్రశ్న నాకు అడిగి ఉండరు. నా దగ్గర వేరే సమాధానం లేదు కూడా. మేము తీసుకున్న నిర్ణయం ఖచ్చితంగా సరైనదే. హెట్‌మైర్ మా ఫినిషర్. గతంలో అతడు ఎన్నో మ్యాచ్‌లను గెలిపించాడు. మేము సూపర్ ఓవర్‌లో గెలిచి ఉంటే మీ ప్రశ్న కాస్త భిన్నంగా ఉండేది. క్రికెట్‌లో ఎప్పుడు ఏమి జరుగుతుందో ఎవరూ ఊహించలేరు. సందీప్ శర్మ గతంలో సూపర్ ఓవర్‌లో బాగా బౌలింగ్ చేశాడు. ఈ సారి కూడా అందుకే అతడికి బంతిని ఇచ్చాము. ఏదేమైనప్పటికి సూపర్ ఓవర్‌లో నాలుగు నుంచి ఆరు పరుగులు అదనంగా సాధించి ఉంటే పరిస్థితి వేరే విధంగా ఉండేది” అని పోస్ట్ మ్యాచ్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో రాణా పేర్కొన్నాడు.



KR TV క్రాంతి

శుక్రవారం 18 ఏప్రిల్ 2025

# సినిమా న్యూస్

epaper.krtvnews.com



## అందుకే దూరంగా ఉన్నా..

## క్షమాపణలు చెప్పిన నజ్రియా

గతేడాది చివర్లో 'సూక్ష్మ దర్శిని'తో ప్రేక్షకులను పలకరించారు నటి నజ్రియా . దీని షూటింగ్ పూర్తయిన నాటినుంచి ఆమె సోషల్ మీడియాకు పూర్తిగా దూరంగా ఉన్నారు. దీంతో రకరకాల కామెంట్స్ మొదలయ్యాయి. తాజాగా నజ్రియా ఒక ఎమోషనల్ నోట్ విడుదల చేశారు. తాను మానసికంగా ఇబ్బందులు పడుతున్నానని, త్వరలోనే కోలుకుంటానని చెప్పారు. తనను సంప్రదించాలనుకున్న వారికి అందుబాటులో లేనందుకు క్షమించమని కోరుతూ నోట్ విడుదల చేశారు.



"నేను కొంతకాలంగా అందరికీ దూరంగా ఉంటున్నాను. కొన్ని వ్యక్తిగత కారణాల వల్ల సోషల్ మీడియాలో యాక్టివ్‌గా లేను. నా 30వ పుట్టినరోజు, నూతన సంవత్సర వేడుకలు, నా చిత్రం సక్సెస్ మీట్‌లు.. ఇలా దేనికీ నేను హాజరుకాలేదు. ఎన్నో ముఖ్యమైన క్షణాలను మిస్ అయ్యాను. నా గురించి వివరాలు తెలుసుకోవడం కోసం ప్రయత్నించిన అందరికీ ధన్యవాదాలు. వాళ్ల ఫోన్‌లకు నేను సమాధానం ఇవ్వలేదు. నాకు వారి సినిమాల్లో పాత్రలు ఇవ్వడం కోసం ఎంతోమంది ఫోన్‌లు చేశారు. వారి ఫోన్లు నేను తీయలేదు. ఈ విషయంలో అందరినీ క్షమించమని కోరుతున్నాను. ఇది నాకు చాలా కఠినమైన సమయం. నేను త్వరలోనే కోలుకుని మీ ముందుకువస్తాను" అని చెప్పారు. తాజాగా తాను ఉత్తమ నటిగా కేరళ రాష్ట్ర చలనచిత్ర అవార్డును అందుకున్నట్లు చెప్పారు. ఇక ఈ పోస్ట్‌ను సమంత లైక్ చేశారు.

రాజా రాణి సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు నజ్రియా. తర్వాత ఫహద్ ఫాజిల్‌ను ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. కొన్ని రోజులుగా నజ్రియా అందరికీ దూరంగా ఉండడంతో వీరిద్దరూ విడిపోతున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే తాజాగా ఆమె పోస్ట్‌పై నజ్రియా నజీం ఫహద్ అని రాయడంతో వీటికి చెక్ పడింది.

## అందం కారణంగా అవకాశాలు..

## అలా చెప్పడం నాకు నచ్చదు




'ఓదెల2'లో శివ శక్తిగా నటించి అందరి ప్రశంసలు అందుకుంటున్నారు నటి తమన్నా . అశోక్ తేజ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా నేడు ప్రేక్షకుల ముందుకువచ్చింది. ఈసందర్భంగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తమన్నా మాట్లాడుతూ 'మిల్కీ బ్యూటీ' ట్యాగ్‌పై మరోసారి స్పందించారు.

"నేను ఎప్పుడూ ఒకేతరహా పాత్రలకు పరిమితం కావాలని అనుకోవడం లేదు. అందంగా ఉన్నాను కాబట్టి నాకు అవకాశాలు వస్తున్నాయి అని చెప్పడం నాకు నచ్చదు. అలా చెబితే వింతగా ఉంటుంది. మేము సినీ రంగంలో ఉంటున్నాం. ఈ పరిశ్రమలో ఉన్నవాళ్లకు అందం మీద శ్రద్ధ ఉండాలి.. కానీ, కథను ఎంచుకునేటప్పుడు పాత్ర గ్లామరస్‌గా ఉందా, లేదా అనేదానితో పాటు ఎన్నో విషయాలు చూసి ఎంపిక చేసుకుంటాం. 'మిల్కీ బ్యూటీ' అనే ట్యాగ్ నాకు అభిమానులు ఇచ్చారు. క్రమంగా అది వాడుకలోకి వచ్చింది. మీడియా దాన్ని మరింత ప్రచారం చేసింది. ఈ ట్యాగ్ నా సినిమాల ఎంపికలపై ప్రభావం చూపలేదు" అని చెప్పారు.

ఇటీవల కూడా తమన్నా దీనిపై మాట్లాడిన విషయం తెలిసిందే. అలా పిలవడం వల్ల తనకేం ఇబ్బందిగా లేదని.. అయితే తన అందం వల్ల కాకుండా పాత్రలతో నటనా సామర్థ్యాన్ని, వైవిధ్యాన్ని చూపించడం తన లక్ష్యమని చెప్పారు. తన పనితనాన్ని చూడాలని కోరారు.

## ఎన్టీఆర్‌పై ప్రశంసలు కురిపించిన రాజమౌళి


స్టార్ హీరో ఎన్టీఆర్‌పై దర్శక ధీరుడు రాజమౌళి ప్రశంసలు కురిపించారు. 'ఆర్‌ఆర్‌ఆర్: బిహైండ్ అండ్ బియాండ్' డాక్యుమెంటరీ జపాన్‌లో విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా జపాన్ వెళ్లిన రాజమౌళి అక్కడి మీడియాతో మాట్లాడుతూ ఎన్టీఆర్ నటనపై ప్రశంసలు కురిపించారు. 'ఆర్‌ఆర్‌ఆర్' సినిమాలోని 'కొమురం భీముడో' పాట గురించి ప్రస్తావించారు.



"కొమురం భీముడోలాంటి కష్టమైన పాటను చిత్రీకరించడం నాకు చాలా సులభమైందంటే దానికి కారణం ఎన్టీఆర్. అతడు గొప్ప నటుడని అందరికీ తెలుసు. కానీ, ప్రత్యేకించి ఆ పాటలో తారక్ నటన మరో స్థాయిలో ఉంటుంది. అతడి శరీరంలోని అణువణువుతోనూ హావభావాలు పలికించాడు. నేను ఆ పాట చిత్రీకరణలో అతడి ముఖంపై కెమెరా పెట్టి పాట ప్లే చేశాను అంతే. అది ఎంతో గొప్పగా వచ్చింది. ఈ పాట వెనక కొరియోగ్రాఫర్ ప్రతిభ కూడా ఉంది. తారక్‌ను ఎలా కట్టాలి, ఎలా వేలాడదీయాలో బాగా ఆలోచించి కొరియోగ్రఫీ చేశారు" అని రాజమౌళి చెప్పారు. ఇక ఈ సినిమా తెర వెనక సంగతులతో రూపొందించిన 'ఆర్‌ఆర్‌ఆర్: బిహైండ్ అండ్ బియాండ్' డాక్యుమెంటరీ నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలై మంచి ఆదరణను సొంతం చేసుకుంది. ఇప్పుడు జపాన్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది.

ఇక ప్రస్తుతం ఎన్టీఆర్ బాలీవుడ్‌లోనూ తన సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో వార్2లో నటిస్తున్నారు. కియారా అద్వాణీ కథానాయిక. దాదాపు చిత్రీకరణను పూర్తిచేసుకున్న ఈ మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా ఇది విడుదల కానుంది.

## సీక్వెల్‌కు సిద్ధమైన తాజా హిట్ చిత్రం




సన్నీ దేవోల్ రణ్‌దీప్ హుడా ప్రధాన పాత్రల్లో తెలుగు దర్శకుడు గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా 'జాట్'. ఇటీవల ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా టాలీవుడ్‌లో పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకొని బాలీవుడ్‌లో సూపర్ హిట్‌గా నిలిచింది. తాజాగా ఈ సినిమాకు సీక్వెల్ రానున్నట్లు టీమ్ ప్రకటించింది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై పార్ట్ 2 రానున్నట్లు తెలిపింది.

"బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకున్న తర్వాత జాట్ విశ్రాంతి తీసుకోవాలనుకోవడం లేదు. ఈసారి మరో పెద్ద మిషన్‌తో అద్భుతమైన యాక్షన్ సన్నివేశాలతో మీ ముందుకువస్తాడు" అంటూ పోస్టర్ విడుదల చేశారు. సీక్వెల్‌కు కూడా గోపీచంద్ మలినేని దర్శకత్వం వహించనున్నట్లు తెలిపారు. త్వరలోనే దీని పూర్తి వివరాలను వెల్లడిస్తామని చెప్పారు.

సన్నీదేవోల్ కెరీర్‌లో జాట్ రికార్డు..

ఈ సినిమాలో జాట్ పాత్రలో సన్నీదేవోల్ తన మాస్ యాక్షన్‌తో ప్రేక్షకులను మెప్పించారు. దీంతో ఆయన కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల జాబితాలో 'జాట్' స్థానం సొంతం చేసుకుంది. ఏప్రిల్ 11న విడుదలైన ఈ చిత్రం ఇప్పటివరకూ రూ.57 కోట్లు వసూలుచేసింది. దీంతో సన్నీ కెరీర్లో అత్యధిక వసూళ్లు సాధించిన మూడో చిత్రంగా రికార్డు నెలకొల్పింది. తొలి రెండు స్థానాల్లో 'గదర్', 'గదర్ 2' ఉన్నాయి.

## స్పిరిట్ కోసం కసరత్తులు

ప్రభాస్-సందీప్‌రెడ్డి వంగా కాంబినేషన్‌లో రాబోతున్న 'స్పిరిట్' చిత్రం ఎప్పుడు పట్టాలెక్కుతుందోనని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ప్రభాస్ 'రాజా సాబ్' 'ఫౌజీ' చిత్రాలను పూర్తి చేసే పనిలో ఉన్నారు. ఆ తర్వాతే 'స్పిరిట్' సెట్స్‌పైకి వెళ్లనుంది. తాజాగా ఈ సినిమా షూటింగ్ గురించి సోషల్‌మీడియాలో ఓ వార్త బాగా ప్రచారమవుతున్నది. నాలుగు నెలల పాటు అక్కడక్కడా చిన్న విరామాలతో షూటింగ్ జరుగనుందని, ప్రభాస్ 90రోజుల డేట్స్‌ను కేటాయించారని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సినిమాలో ఆయన పవర్‌ఫుల్ పోలీస్ అధికారి పాత్రలో కనిపించబోతున్న విషయం తెలిసిందే. గతంలో చూడని విధంగా ఫిట్‌గా కనిపించాలనే సంకల్పంతో ప్రభాస్ ఫిజికల్ వర్కవుట్స్ మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారట. నిజాయితీ, ధిక్కార స్వభావం కలిగిన అగ్రెసివ్ పోలీసాఫీసర్‌గా ప్రభాస్ పాత్ర అభిమానుల్ని సర్‌ప్రైజ్ చేస్తుందని చెబుతున్నారు. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా సైతం 'స్పిరిట్' గురించి ఇటీవల ఓ కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సినిమా షూటింగ్ కోసం మెక్సికోలోని కొన్ని ప్రాంతాలను పరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు.



## పవన్ చిత్రంలో శింబు పాట



తమిళ హీరో శింబుకి పాటలు పాడటంలో కూడా చక్కటి ప్రావీణ్యం ఉన్న విషయం తెలిసిందే. తమిళ, తెలుగు భాషల్లో ఆయన ఇప్పటికే తనదైన గాత్రంతో సంగీత ప్రియుల్ని ఆకట్టుకున్నారు. తాజాగా ఆయన పవన్‌కల్యాణ్ 'ఓజీ' (ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్) చిత్రంలో ఓ పాటను ఆలపించారు. ఈ విషయాన్ని చిత్ర సంగీత దర్శకుడు తమన్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. 'ఓజీ' చిత్రంలో శింబు పాట పాడనున్నారని గతంలోనే వార్తలొచ్చాయి. తాజాగా తమన్ ప్రకటనతో అది నిజమని రుజువైంది. 'ఫైర్ స్ట్రామ్' పేరుతో కంపోజ్ చేసిన ఈ పాటకు శింబు వాయిస్ హైలైట్‌గా నిలుస్తుందని మేకర్స్ తెలిపారు. 'ఓజీ' సినిమా షూటింగ్ పునఃప్రారంభమైన తర్వాత ఈ పాటను విడుదల చేస్తామని మేకర్స్ తెలిపారు. సుజీత్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో ప్రియాంక అరుళ్ మోహన్, ఇమ్రాన్ హష్మీ, అర్జున్‌దాస్, ప్రకాష్‌రాజ్ తదితరులు ముఖ్యపాత్రలను పోషిస్తున్నారు. ఇంకా కొంతభాగం చిత్రీకరణ మిగిలి వుంది. రాజకీయ కార్యకలాపాలకు కాస్త విరామం ప్రకటించి త్వరలో ఈ సినిమా షూట్‌లో పవన్‌కల్యాణ్ జాయిన్ అయ్యే అవకాశాలున్నాయని తెలిసింది.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com